


## మంత్రి తుమ్మల విశేష కృషి... గిరిజన ప్రాంతంలో విద్యాజ్యోతి

అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 26, ఆగస్టు 2026 16 పేజీలు






రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ కోసం భారీగా నిధులు

ప్రాజెక్టుల పూర్తికి భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, అటవీ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇరిగేషన్ ప్రాజెక్టుల పెండింగ్ సమస్యలపై సమీక్షించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

# పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలు పరిష్కరించాలి

2వ పేజీలో...

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం -పునరావాస పునరుద్ధరణ (ఆర్ అండ్ ఆర్), అటవీ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తి చేసి, నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై



2వ పేజీలో...

# విద్య, వైద్యానికి ప్రాధాన్యత

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలపాలి

ప్రజాహితం కోసం విద్య, వైద్యానికి పెట్టే ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడి

ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం వైద్య విభాగం, ఆగస్టు25 (ప్రభాతవార్త)** విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం మంత్రి, స్థానిక జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రూ. 2375 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజాహితం కోసం విద్య, వైద్యం పై పెట్టే ఖర్చు, భవిష్యత్తు పెట్టుబడి అన్నారు. జిల్లాలో వైద్య కళాశాల పూర్తయ్యే నాటికి మనకు ఇంకొక 200 పడకల ఆసుపత్రి కావాలని, అది ఎక్కడ కట్టాలని స్థల నిర్ధారణ చేస్తే, ముఖ్యమంత్రిని అడిగి దాన్ని కూడా మంజూరు చేయిస్తానని తెలిపారు. ఓల్డ్ బిల్డింగ్ శిథిలావస్థలో వుందని, పరిశీలించి, దాన్ని తొలగించడానికి ప్రతిపాదనలు ఇస్తే, మొత్తం స్థలాన్ని

# నర్సింగ్ కళాశాలల్లో మాయాజాలం

అనుభవం లేని అధ్యాపకులతో విద్య బోధన

నర్సింగ్ కళాశాలలో బోగస్ అడ్మిషన్లు?

హాజరు లేకున్నా సర్టిఫికెట్ల ఇస్తామంటూ ప్రచారం

పేద విద్యార్థుల నుంచి భారీ గా ఫీజుల వసూళ్లు

ప్రభుత్వ సొమ్ముకు కన్నం




**ఖమ్మం ప్రభాతవార్త :** నర్సింగ్ విద్య అంటే కేవలం ఒక సర్టిఫికెట్ పొందే కోర్సు కాదు.. ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న రోగులకు సేవలందించే అత్యంత బాధ్యతాయుతమైన వృత్తికి పునాది. ఖమ్మం జిల్లాలో కొందరు వ్యక్తులు నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం నుంచి వచ్చే సొమ్మును అడ్డదారిలో జేబులో వేసుకుంటున్నారు. ఖమ్మంలో కొన్ని నర్సింగ్ కళాశాలల్లో నాణ్యమైన విద్యాబోధన, ప్రాక్టికల్ శిక్షణ, అర్హత కలిగిన బోధనా సిబ్బంది వంటి అంశాలు ప్రశ్నార్థకంగా మారుతున్నా యన్న ఆరోపణలు

## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

కన్నుల పండువగా వన మహోత్సవం

సెంట్రల్ పార్క్‌లో మొక్కలు నాటిన కలెక్టర్

కొత్తగూడెం, ఆగస్టు 25 ప్రభాతవార్త




## ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు చర్యలు చేపట్టాలి

నీట్‌పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ సంజయ్ జాజు

కొత్తగూడెం, ఆగస్టు 25 ప్రభాతవార్త:



# పెండింగ్ భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలను పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి..**

ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. భూసేకరణను చీఫ్ ఇంజినీర్లు ఒక సవాల్‌గా తీసుకుని యుద్ధప్రాతిపదికన పనిచేయాలని మంత్రి సూచించారు. రెవెన్యూ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు పెండింగ్ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరిన నిధులు అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూమిని సకాలంలో సేకరించాలని మంత్రి సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ప్రజాప్రతి నిధులను భాగస్వామ్యం చేసి స్థానిక సమస్య లను పరిష్కరించాలన్నారు. సాగునీటి ప్రాజెక్టు లకు సంబంధించిన భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, అవసరమైన అంశాలను తన దృష్టికి నేరుగా తీసుకొని రావాలని కలెక్టర్లకు మంత్రి తెలిపారు. కలెక్టర్లు నీటిపారుదల శాఖ కార్యదర్శితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నీటిపారుదల శాఖ సిఇ వాసంతి, ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యానికి ప్రభుత్వ ప్రాధాన్యత

**మొదటి పేజీ తరువాయి..**



ప్రణాళికాబద్ధంగా వినియోగంలోకి తెస్తామన్నారు. ఎక్కువ స్థలం ఇంకా మిగిలిపోయింది దాన్ని ఏ రకంగా వాడుకుంటాం ఈ యొక్క హాస్పిటల్‌కి సంబంధించినటువంటి వచ్చే బాధితులు, సహాయకులు సౌకర్యవంతంగా వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. పార్కింగ్ ఎక్కడ ఉంటే బాగుంటది, బిల్డింగ్స్ మీద సోలార్ కి వెళ్తే మీ పవర్ ఖర్చులు కూడా లేకుండా చూసుకోవచ్చన్నారు. రోగులకి సకల సౌకర్యాలు ఉండాలని, హైదరాబాదులా ఖమ్మం హాస్పిటల్లో అన్ని సౌకర్యాలు దొరుకుతాయి అనే విశ్వాసాన్ని నమ్మకాన్ని ఖమ్మం జిల్లా ప్రజలకే కాకుండా చుట్టు పక్కల జిల్లా ప్రజలకి కల్గించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా అని రంగాలలో అగ్ర భాగాన ఉండాలని మంత్రి అన్నారు. రహదారులు, మునిసిపాలిటీ కార్పొరేషన్, హాస్పిటల్స్, విద్యాలయాలు, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, ప్రభుత్వం ఆస్తులు అన్ని తీర్చిదిద్దాలని, అవి వేరే జిల్లా వాళ్ళకి ఆదర్శంగా వుండాలని తెలిపారు. మనం కష్టపడితే ఫలితాలు వస్తాయని, ఆ ఫలితాలు రాష్ట్రం మొత్తానికి వ్యాపిస్తాయని అన్నారు. పట్టణ రహదారులు కూడా అందరిని సమన్వయం చేసుకొని చక్కగా అవుతున్నాయన్నారు. ప్రజల అభీష్టం మేరకు వాళ్ళ అవసరాలకు తగ్గట్టుగా కార్పొరేషన్ అభివృద్ధి జరగాలన్నారు. జిల్లా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ కాకుండానే, ఇంకా అవసరమైన టువంటి అన్ని కార్యక్రమాల్ని కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్నటువంటి వైద్య సౌకర్యాలు మెరుగుపర చడానికి చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు తీసుకెళ్లగలుగుతానే విశ్వాసం తోటి విద్య, వైద్యం పై చేసే ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడని, ఈ పిల్లలు రేపు ఈ రాష్ట్రానికే కాదు ఈ దేశానికి మనకి ఒక ఆస్తి అని తెలిపారు. డాక్టర్స్ కావచ్చు, ఇంజనీర్స్ కావచ్చు, చదువుకు న్నటు వంటి ప్రతి బిడ్డ కూడా ఈ దేశం ఆస్తి అందుకనే మనం ఆస్తి మీద పెట్టుబడి పెట్టి ఆస్తి ని మనం జాగ్రత్త చేసుకుంటే ఆస్తి ద్వారా ఈ రాష్ట్రం ఈ దేశం సుఖంగా సౌభాగ్యంగా ఉండే అవకాశం ఉంటదని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల పటిష్టానికి చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ దుర్గా ప్రసాద్, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. శంకర్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, అధికారులు, ప్రజా పతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడమే కాదు.. వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలి : మంత్రి తుమ్మల

**పర్యావరణ పరిరక్షణతోనే వేగవంతమైన అభివృద్ధి**

**పచ్చదనం పెరిగితే వర్షపాతం, పర్యావరణ సమతుల్యత మెరుగుపడుతుంది**

**స్తంభాద్రి ప్రకృతి వనం (వెలుగుమట్ల అర్బన్ పార్కును) ఆహ్లాదకరమైన రిక్రియేషన్ ప్రదేశంగా అభివృద్ధి చేయాలి**

**స్తంభాద్రి అర్బన్ పార్కులో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల**




ఖమ్మం అర్బన్, ఆగస్టు 25 (ప్రభాత వార్త )

మొక్కలు నాటడమే కాకుండా వాటి మనుగడ, సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. స్తంభాద్రి ప్రకృతి వనం (వెలుగుమట్ల) అర్బన్ పార్కులో మంగళవారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రస్తుతం వన మహోత్సవ కార్యక్రమాల్లో మొక్కలు నాటడంపైనే ఎక్కువగా దృష్టి పెడుతున్నామని, అయితే వాటి మనుగడ, సంరక్షణపై కూడా అంతే శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. మొక్క నాటిన ప్రతి ఒక్కరూ దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. అడవుల నరికివేత, పచ్చదనం తగ్గిపోవడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో తీవ్ర మార్పులు చోటు చేసుకుంటున్నాయని మంత్రి తెలిపారు. పసిఫిక్ మహా సముద్రం ఇంతగా వేడెక్కిన పరిస్థితి గత 150 సంవత్సరాల చరిత్రలో ఎన్నడూ లేదని, రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. కృష్ణా, గోదావరి, మున్నేరు నదుల్లో ప్రస్తుతం ఆశించిన స్థాయిలో నీటి ప్రవాహం లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. చరిత్రలో బయ్యారం చెరువు నిండకపోవడం వంటి పరిస్థితి ఎప్పుడూ లేదని, ప్రస్తుతం బయ్యారం చెరువులో కూడా నీరు లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. వచ్చే ఏడాది త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలు పచ్చదనం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఖమ్మం ప్రజలు స్తంభాద్రి స్తంభాద్రి ప్రకృతి వనం (వెలుగుమట్ల) అర్బన్ ఫారెస్ట్ వంటి పచ్చని ప్రాంతాలను కలిగి ఉండటం అదృష్టమని మంత్రి అన్నారు. పిల్లలను ఇలాంటి ప్రాంతాలకు తీసుకువచ్చి వివిధ రకాల చెట్లు, వాటి ఉపయోగాలను పరిచయం చేయాలని సూచిం చారు. చెట్లు లేకపోతే ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును ఆసుపత్రుల్లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. ఎన్ని కోట్ల రూపాయల సంపద ఉన్నా పర్యావరణం ఆరోగ్యకరంగా లేకపోతే దాని వల్ల ప్రయోజనం ఉండదని మంత్రి అన్నారు. వన మహోత్సవ కార్యక్రమాల సమయంలో మాత్రమే మొక్కలు నాటకుండా ప్రతి ఒక్కరూ తమ జీవితంలో మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ఒక అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతోనే వ్యక్తిగతంగా, సమాజంగా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని మంత్రి కోరారు. ప్రస్తుతం మనం చేస్తున్న పనులు భవిష్యత్ తరాలపై ప్రభావం చూపుతాయని, వారికి మెరుగైన పర్యావరణాన్ని అందించేందుకు మంచి పనులు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్కును పిల్లలు, వృద్ధులు, వాకర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలతో ఆహ్లాదకరమైన రిక్రియేషన్ ప్రదేశంగా అభివృద్ధి చేయాలని, ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. వృక్షప్రసాదాలు మంత్రి పంపిణీ చేశారు. అంతకుముందు మంత్రి వెలుగుమట్ల పార్క్ ను స్తంభాద్రి ప్రకృతి వనంగా నామకరణం, లోగోను ప్రారంభించారు. యూనియన్ బ్యాంక్ అందించిన బ్యాటరీ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, డిఆర్డీవో శ్రీరామ్, ఆర్డీఓ శ్రీనివాస్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ప్రజాప్రతి నిధులు, అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేత తాజుద్దీన్ మృతి

**మహమ్మద్ తాజుద్దీన్ కి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**కంటతడి పెట్టిన పువ్వాడ**

ఖమ్మం టౌన్, ప్రభాతవార్త



బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా మైనారిటీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ సోమవారం రాత్రి గుండెపోటుతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం తాజుద్దెన్ పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. తాజుద్దీన్ కి నివాళులు అర్పిస్తూ పువ్వాడ కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ సందర్భంగా తాజుద్దీన్ మృతి పార్టీకి, ముస్లిం మైనారిటీ సమాజానికి, వారి కుటుంబానికి తీరని లోటని పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీ కోసం తాజుద్దీన్ చేసిన సేవలను, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. తాజుద్దీన్ పార్టీ పట్ల నిబద్ధత కలిగిన నాయకుడిగా, పువ్వాడ అజయ్ కుమార్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ఏ పిలుపునిచ్చినా దాని విజయవంతం కోసం అహర్నిశలు కష్టపడిన నిజమైన పార్టీ సైనికుడిగా సేవలందించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఆర్జేసీ కృష్ణ, కూరాకుల నాగభూషణం, ఖమర్ , కర్నాటి కృష్ణ, బి రెడ్డి నాగచంద్ర రెడ్డి, బత్తుల మురళి తదితరులు పార్టీ జెండాను తాజుద్దీన్ గారి పార్థివదేహంపై కప్పి బీఆర్ఎస్ పార్టీ తరఫున ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు పగడాల నాగరాజు, ఖ్లి కృష్ణ, కూరాకుల నాగభూషణం, ఖమర్, భీరెడ్డి నాగచంద్ర రెడ్డి, కర్నాటి కృష్ణ, బచ్చు విజయ్ కుమార్, షేక్ మక్బుల్, బత్తుల మురళి, కూరాకుల వలరాజు, పగడాల శ్రీవిద్య, పల్లా రోజు లీనా, జశ్వంత్‌నాగండ్ల కోటేశ్వరరావు, షేక్. షకినా, వీరునాయక్, పిన్ని, తీళిగిగే పాషా, కోటేశ్వరరావు, షేక్. ఉస్మాన్ ముజాహిద్, తౌసిఫ్, షమ్ముషుద్దీన్, సత్తార్ పాల్గొన్నారు

# బీసీ మహిళలకు వంద శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు...

**ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం...**

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**

ప్రభాతవార్త కలెక్టరేట్ ఆగస్టు 25

ఖమ్మం జిల్లాలో బీసీ మహిళలను ఆర్థికంగా స్వావలంబన కలిగిన మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం వందశాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంక్షేమశాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఖమ్మం జిల్లాలో ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పథకం క్రింద జిల్లాలోని ప్రతి శాసనసభ నియోజక వర్గానికి 1,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్లు చొప్పున, ఒక్కో యూనిట్ విలువ 12 వేలు 100 శాతం ఉచిత సబ్సిడీపై అర్హులైన బీసీ మహిళలకు అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే మహిళలు బీసీ వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళలై ఉండాలని, 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. నిరాశ్రయులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథలు, అలాగే మేరా/మేరు కమ్యూనిటీకి చెందిన మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలకు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షలకు మించకూడదని, తెల్ల రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం క్రింద అవకాశం ఉంటుందని, కుట్టు వృత్తిలో నైపుణ్యం కలిగిన వారికి, అలాగే కనీస ప్రాథమిక అక్షరాస్యత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన బీసీ మహిళలు సెప్టెంబర్ 13వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆన్లైన్ దరఖాస్తులను tgobmms.cgg.gov. పోర్టల్ ద్వారా సమర్పించాలని తెలిపారు. అర్హత కలిగిన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దేశిత గడువులోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# పచ్చదనమే భవిష్యత్తుకు భరోసా

## చేన్నంగలగడ్డ ఆశ్రమ పాఠశాలలో వనమహోత్సవం

**ఇల్లందు, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

పర్యావరణాన్ని పరిరక్షించడం, పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అనే సందేశంతో ఇల్లందు మండలం చేన్నంగలగడ్డ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొక్కలు నాటడం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, అది భావితరాలకు ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించే మహత్తర ఉద్యమమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణం మొత్తం పచ్చని మొక్కలతో కళకళలాడగా, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యతను పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నామా నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏటీడీవో భారతి దేవి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. విద్యార్థులతో కలిసి మొక్కలకు నీరు పోసి వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణలో నీడనిచ్చే, పండ్లిచ్చే, ఔషధ గుణాలు కలిగిన వివిధ రకాల మొక్కలను నాటుతూ పచ్చని పాఠశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏటీడీవో భారతి దేవి మాట్లాడుతూ,





చెట్లు ప్రకృతికి ఊపిరితిత్తులు అని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు, తగ్గుతున్న వర్షపాతం వంటి సమస్యలకు మొక్కల పెంపకమే శాశ్వత పరిష్కారమని వివరించారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకుంటే పర్యావరణ పరిరక్షణ ఉద్యమం విజయవంతం అవుతుందని చెప్పారు. గ్రామపంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ, పచ్చని గ్రామం – ఆరోగ్యకరమైన సమాజానికి నాంది అని అన్నారు. మొక్కలు మనకు ప్రాణవాయువు, నీడ, పండ్లు, ఔషధాలు అందించడంతో పాటు భూగర్భ జలాలను పెంపొందించి ప్రకృతి సమతుల్యతను కాపాడతాయని తెలిపారు. ప్రతి ఇంటి వద్ద, ప్రతి పాఠశాలలో, ప్రతి గ్రామంలో మొక్కలు నాటి వాటిని పెద్ద చెట్లుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయులు బి. నామా నాయక్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే పర్యావరణంపై అవగాహన పెంపొందించడం విద్యలో భాగమని అన్నారు. పాఠశాలలో చేపడుతున్న పచ్చదనం-స్వచ్ఛత కార్యక్రమాల ద్వారా విద్యార్థులను ప్రకృతి ప్రేమికులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కకు బాధ్యత వహించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేసి, ఒక్క విద్యార్థి ఒక్క మొక్క, ఒక్క కుటుంబం ఐదు మొక్కలు అనే సందేశాన్ని సమాజానికి అందించారు. పర్యావరణం మనందరి బాధ్యత. నేడు నాటిన ఒక్క మొక్క రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవనం, పచ్చని భవిష్యత్తును అందించే జీవవృక్షంగా మారుతుంది అనే సందేశంతో చేన్నంగలగడ్డ ఆశ్రమ ఉన్నత పాఠశాల వనమహోత్సవం ఆదర్శప్రాయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలి: జవ్వాజి అశ్విని

**వైరా రూరల్ ఆగస్ట్ 25 (ప్రభాతవార్త)**

వైరా మండలం తాటిపూడి లో మహిళా సమైక్యల ఆధ్వర్యంలో మహిళా గ్రామ సభను నిర్వహించారు. ఈ ఈ గ్రామ సభలో పాల్గొన్న సర్పంచ్ జవ్వాజి అశ్విని మాట్లాడుతూ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా పొందుతున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ, వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రుణాలను కేవలం అవసరాల కోసం వినియోగించకుండా, ఆదాయం సమకూర్చే విధంగా చిన్నచిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలను ప్రారంభించాలని కోరారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే కుటుంబాలు బలోపేతం



అవుతాయని, ప్రతి మహిళ అభివృద్ధి గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామంలోని క్రాంతి, చామంతి పొదుపు సంఘాలు తమ పొదుపులను పెంచుకోవడంతో పాటు, సంఘాల ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. మహిళా సంఘాలు ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగుతూ, తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని సర్పంచ్ జవ్వాజి అశ్విని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు పరస్పర సహకారంతో ముందుకు సాగితే మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించుకోవచ్చని, తద్వారా గ్రామంలోని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడంతో గ్రామం కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాంబాబు, సీసీ శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు తాత నిర్మల, తాటిపూడి పంచాయతీ కార్యదర్శి అజయ్, సంపసాల మల్లేశ్వరి, వడ్లమూడి తేజ, రాయల రమణ మహిళా సమైక్యల సభ్యులు, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో వన మహోత్సవం



**కల్లూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలలో వన మహోత్సవ కార్యక్రమం మంగళవారం ఆయా గ్రామ పంచాయతీలలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ ఏనుగు సురేష్ బాబు, ఈజీఎస్ ఏపీవో హేమమాలిని, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది సర్పంచులు పాలకవర్గం లో వనం మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పువ్వులు, పండ్లు, నీడనిచ్చే, మొక్కలు పలు రకాల మొక్కలను గ్రామాల్లో అంతర్గత రహదారులు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడి, తదితర కార్యాలయాలలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించి మరో వారం రోజుల్లో పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమాన్ని పూర్తిచేస్తామని ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలో వారం రోజుల్లో 50 వేలు పైగా మొక్కలను నాటుతున్నామని పేర్కొన్నారు

## ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**పెనుబల్లి, ఆగష్టు 25, ప్రభాతవార్త**



ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం కొత్త లంకపల్లి గ్రామం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కల నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించి పెంచేందుకు నిరంతర చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం సందర్భంగా అటవీ ప్రాంతాల్లో పెద్దఎత్తున మొక్కలు నాటడంతో పాటు, నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా వనమహోత్సవంలో భాగస్వాములై ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం పాదయాత్ర



**వైరా టౌన్ ఆగస్టు 25 (ప్రభాతవార్త)**

వైరా నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులకు తక్షణమే ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ (టి డబ్ల్యూ జే ఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర , అనంతరం నాయకులు, విలేకరులు తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుని సీనియర్ అసిస్టెంట్ రాధికకు వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల న్యాయమైన పోరాటానికి అఖిలపక్ష నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. సమాజ సమస్యలను వెలికితీసే జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించడం సరికాదన్నారు. ఏళ్ల తరబడి వినతులు ఇస్తున్నా ఫలితం లేకపోవడం వల్లే పాదయాత్ర చేపట్టాల్సి వచ్చిందన్నారు. అర్హులైన విలేకరులందరికీ నివాస స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు, బి ఆర్ ఎస్, టి.డి.పి సిపిఎం సిపిఐ నాయకులు అందరు పాల్గొని జర్నలిస్టులకు సంఘీభావం తెలిపారు.

## మద్దులపల్లి లో మొక్కలు పంపిణీ



**కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో సర్పంచ్ పడిగ నాగమణి, పంచాయతీ కార్యదర్శి కె. విక్రమ్ ఆధ్వర్యంలో మంగళవారం వన మ హోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులకు ఇంటింటా వివిధ రకాల పచ్చని మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం స్మశాన వాటికలో మొక్కలు నాటారు. నాటిన మొక్కలకు నీళ్లు పోసి రక్షణ కవచాలను ఏర్పాటు చేసి మాట్లాడారు. పర్యావరణ సమతుల్యత సాధించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పచ్చదనాన్ని మరింతగా పెంపొందించేందుకు తోడ్పడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ బావ్ సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ పడిగ ముత్తిలింగం, పంచాయతీ సిబ్బంది, మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు దశల పోరాటాన్ని విజయవంతం చేయాలి

**కల్లూరు, ఆగష్టు 25, ప్రభాతవార్త**

రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు రాష్ట్ర ఉద్యోగుల, ఉపాధ్యాయుల, గెజిటెడ్ ఉద్యోగులు, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, వర్కర్స్, పెన్షనర్స్ సమస్యల కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు దశల పోరాటంలో భాగంగా ఆగస్టు 27 చలో ఖమ్మం, ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నందు నిరసన కార్యక్రమము కలదు, ఉద్యోగులకు రావలసినటువంటి పిఆర్సి, పెండింగ్ బిల్స్, హెల్త్ కార్డుల అమలు, సిపిఎస్ రద్దు 64 డిమాండ్లపై ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు దానిలో భాగంగా మంగళవారం మండలంలో అన్ని ఆఫీసుల్లో ఉద్యోగుల సమావేశం ఏర్పాటు చేసి మూడు దశల పోరాటాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. మొదటగా ఆగస్టు 27 జిల్లా హెడ్ క్వార్టర్ లో నిరసన, సెప్టెంబర్ ఒకటి పెన్షన్ విద్రోహ దినం రాష్ట్రస్థాయిలో నిరసన సెప్టెంబర్ 10 చలో హైదరాబాద్ కార్యక్రమాల విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ నాయకులు కే విజయ్ కుమార్, వై అప్పారావు, జి సుధీర్, కే ఫ్రాన్సిస్, ఎస్ పుల్లారావు, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రాధాన్యతా క్రమంలో సివిల్ పనులు చేపట్టాలివైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలివైద్య ఆరోగ్య శాఖలో మౌళిక వసతులు, సివిల్ పనులు, పరికరాలపై వైద్య అధికారులతో సమీక్షి ంచిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం వైద్య విభాగం, ఆగస్టు 25(ప్రభాత వార్త )**



జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన మౌలిక వసతులు,వైద్య పరికరాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్ శాఖ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మౌళిక వసతులు, సివిల్ పనులు, వైద్య పరికరాలు, ల్యాబొరేటరీలు, డయాగ్నస్టిక్ హబ్ల పనితీరుపై సమీక్షి ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ..అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం చేపడుతున్న సివిల్ పనులు భవిష్యత్ అవసరాలకు కూడా ఉపయోగపడేలా దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టాల్సిన సివిల్ పనులను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించాలని అన్నారు.ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి స్థానిక సంస్థల ద్వారా ఆసుపత్రులను శుభ్రపరిచేలా షెడ్యూల్ రూపొందించాలని సూచించారు. ఒక వారం ఆసుపత్రులు, మరో వారం గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలను శుభ్రపరిచే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.అన్ని ఆసుపత్రుల్లో బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలిఅన్ని ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ఏర్పాటు చేసి నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే 2 పి.హెచ్.సిలు, ఒక యు.పి.హెచ్.సి., 7 ఏఏఎం కేంద్రాల్లో ఎన్క్వాస్ ప్రమాణాలకు అనుగుణంగా అవసరమైన పనులను చేపట్టేందుకు రూ. 9.918 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆయా కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పి.హెచ్.సిలకు అవసరమైన వైద్య పరికరాల కోసం రూ. 46.57 లక్షలు, సబ్ సెంటర్లకు అవసరమైన పరికరాల కోసం రూ. 9.42 లక్షల అంచనా వ్యయంతో అధికారులు ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు.197 సబ్ సెంటర్ కేంద్రాల్లో అవసరమైన సివిల్ పనులకు రూ. 2.165 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలపగా, ప్రతి కేంద్రంలో ప్రజలకు అవసరమైన కనీస మౌళిక వసతులు అందుబాటులో ఉండేలా పనులను గుర్తించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ డి. రామారావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. రాజశేఖర్, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వేణుమాధవ్, వైద్య ఆరోగ్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, వైద్యాధికారులు, ఇంజినీరింగ్ శాఖ, స్థానిక సంస్థలు, సంబంధిత విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు కష్టం వస్తే అండగా ఉండి ఆదుకుంటాం

**మాజీ మంత్రి పువ్వాడ...**

**రఘునాథపాలెం ప్రభాతవార్త ఆగస్టు 25:**



మండల కేంద్రంలోని చిమ్మపూడి గ్రామంలో ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించిన మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్ కె.జానీమియా కుటుంబాన్ని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అజయ్ కుమార్ మాట్లాడుతూ, కార్యకర్త కష్టం వస్తే అండగా ఉండి ఆదుకుంటామని, ఆ కుటుంబాన్నికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని,భరోసా ఇచ్చారు.అనంతరం, బిఆర్ఎస్ నాయకులు పరామర్శించిబిఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ వైస్ఎంపీపీ గుత్తా రవి ఆధ్వర్యంలో జానీమియా కుటుంబానికి , దశదినకర్మ కి ఖర్చులు నిమిత్తం, యాభై వేల రూపాయలు, ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తారవి దొంతుసత్యనారాయణ,వార్డు మెంబర్లు గుండ్ల ముత్తయ్య,దేశగాని నరసయ్య, దంతాల వెంకటేష్ , మాజీ వార్డు సభ్యులు గంగిరెడ్డి విజయ్ రెడ్డి, కాళంగి వీరబాబు, కంపసాటి వేణు, గ్రామ పెద్దలు మంజూరు మధారు ,అమీనా సమీర్ ,నీలం నాగేశ్వరావు, పోతురాజు ,నాగేశ్వరావు ,మొదలుగు వారు పాల్గొన్నారు.

## ఈ నెల 27న జాబ్ మేళా నిర్వహణ .

**ప్రభాతవార్త గాంధీ చౌక్ ఆగస్టు 25.**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం వివిసి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఖమ్మంలో ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్, ఆటోమోటివ్ సర్వీస్ అడ్వైజర్, ఆటోమోటివ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 27న (గురువారం) ఉదయం 10 గంటలకు ఖమ్మం ముస్తఫా నగర్ డిసిసిబి శాంతినగర్ బ్యాంక్ ఎదురుగా ఉన్న వివిసి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారుఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 18 వేల వరకు ఉంటుందని, ఉచిత శిక్షణ, భోజనం, వసతి కల్పించనున్నట్లు తెలిపారు. మొత్తం 90 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఆసక్తి అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు హెచ్ ఆర్ సెల్ నెంబర్ 7729992061 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## కార్మికులకు ఉద్యోగులకు పిఆర్సిని వెంటనే ప్రకటించాలి

**టి యూ సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్**

**ఖమ్మం అర్బన్ ఆగస్టు 25 (ప్రభాతవార్త)**

రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య డిమాండ్ చేశారు.మంగళవారం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న అధ్యక్షతన సమావేశంలో నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ రంగాల కార్మికులకు వేతనాలు పెంచుతానని హామీ ఇచ్చారు తప్ప ఈనాటి అవి అమలు కావడం లేదు ప్రభుత్వం వాగ్దానాలు చేస్తూ కాలం గడుపుతుంది పిఆర్సి గడు దాటిపోతున్న కమిటీల పేరున కాలయాపన చేస్తుందని వారు ఆరోపించారు ,కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పి ఆర్ సి ని ప్రకటించి కార్మికులను ఉద్యోగ కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.అదేవిధంగా!!!మున్సిపల్ కార్మికులకు వేతనాలు తగ్గిస్తూ గత నెల రాష్ట్ర ప్రభుత్వం ఎండార్స్మెంట్ విడుదల చేసింది జి రామయ్య ఆరోపించారు, రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు జీవో నెంబర్ 6 విడుదల చేసిందని దీంట్లో మూడు జోన్లుగా అనగా!!మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ,గ్రామీణ ప్రాంతం గా విభజన చేసి కార్మికుల వేతనాలలో కొత విధిస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎండార్స్మెంట్ లో!!!మున్సిపల్ కార్మికులకు జీవో నెంబర్ 63, 60 లలోని తక్కువ వేతనాలు ఇవ్వాలని ఉంది. దీని కారణంగా మున్సిపాలిటీ, డ్రైవర్లు, పంప్ ఆపరేటర్లకు, డేటా ఆపరేటర్లకు, అటెండర్లకు, ఉన్న వేతనంలో!!!రూ 1000 నుండి రూ 3000 రూపాయలు వేతనం తగ్గుతుంది. ఇది మున్సిపల్ కార్మికుల పొట్టగొట్టడమే అని అన్నారు.ఎన్నికల ముందు మాది కార్మిక సంక్షేమ ప్రభుత్వమని, ప్రజాపాలనాని, ప్రజలకు జవాబుదారితనంగా ఉంటామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తర్వాత వేతనాలు తగ్గిస్తూ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం , ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తుగ్లక్ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారి డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 6 నఖమ్మంలో జరిగే టి యు సి ఐ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని వారు కోరారుఈ సమావేశంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు సి వై పుల్లయ్య,కొయ్యల శ్రీనివాస్, ఎలదండి బాబు,జిల్లా సహాయ కార్యదర్శులు,డి శ్రీనివాసరావు, ఆవుల అశోక్,జిల్లా కోశాధికారి శరత్ తదితరులు పాల్గొన్నారు







## మహమ్మద్ తాజుద్దీన్ పార్టీకి తీరని లోటు

.గుండెపోటుతో బిఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ విభాగ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ మృతి.

..శోకసంద్రంలో ముస్లిం మైనార్టీ నేతలు.విచారం వ్యక్తం చేసిన యావత్ ముస్లిం మైనారిటీ సమాజం.

**.ఖమ్మం టౌన్, ఆగస్టు 25,ప్రభాత వార్త :**





భారత రాష్ట్ర సమితి పార్టీ ఖమ్మం జిల్లా ముస్లిం మైనార్టీ విభాగ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ సోమవారం అర్ధరాత్రి గుండెపోటుతో ఖమ్మం జిల్లా కేంద్రంలో గల ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స కోసం వెళ్లి అక్కడే హఠాన్మరణం పాలయ్యారు.. తాజుద్దీన్ మరణ వార్త తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి, ముస్లిం మైనార్టీ సమాజానికి ఆయన చేసిన సేవలు మరువలేనిమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ, పేర్కొంది. ఈ మేరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మృతి పట్ల సంతాపం ప్రకటించి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తపరిచారు.

## పువ్వాడ కంటతడి

**బీఆర్ఎస్ నేత తాజుద్దీన్ కు కన్నీటి నివాళులు**

**ఖమ్మం అర్బన్,ఆగస్టు25(ప్రభాత వార్త )**

బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ విభాగం మాజీ అధ్యక్షుడు తాజుద్దీన్ అకాల మరణం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. తాజుద్దీన్ మరణ వార్త వినగానే హుటాహుటిన ఖమ్మంలోని తాజుద్దీన్ నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి కంటతడి పెట్టుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. తాజుద్దీన్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. మైనారిటీ వర్గాల కోసం తాజుద్దీన్ చేసిన సేవలు మరవలేవని కొనియాడారు.బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ విభాగం మాజీ అధ్యక్షుడు తాజుద్దీన్ అకాల మరణం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఖమ్మం నగరంలో తాజుద్దీన్ పార్థివదేహాన్ని సందర్శించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా తాజుద్దీన్ తో తనకున్న అనుబంధాన్ని, పార్టీకి మరియు మైనారిటీ వర్గాల కోసం ఆయన అందించిన సేవలను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గుర్తు చేసుకున్నారు. తాజుద్దీన్ మృతి పార్టీకి, మైనారిటీ వర్గాలకు తీరని లోటని, ఆయన లేని లోటును ఎవరూ పూడ్చలేరని పువ్వాడ అన్నారు. తాజుద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆకాంక్షి ంచారు. నివాళులు అర్పించిన వారిలో బి ఆర్ ఎస్ నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



...తాజుద్దీన్ కు నివాళులర్పించిన పువ్వాడ నయన్ రాజ్...బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షులు తాజుద్దీన్ అకస్మిక మృతి పట్ల పువ్వాడ నయన్ రాజ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన భౌతిక కాయానికి నయన్ రాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శోకతప్తైన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

# గిరిజన అభ్యర్థులకు ఏజెన్సీ ధ్రువపత్రాలు జారీ చేయాలి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త:



పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే గిరిజన అభ్యర్థులకు ఏజెన్సీ ధ్రువపత్రాలు సకాలంలో జారీ చేసేలా జిల్లా రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ నాయక్‌ను లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు కోరారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, ఏజెన్సీలోని ఉద్యోగాలను 100 శాతం స్థానిక గిరిజనులతోనే భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పోడు భూములకు హక్కు పత్రాలు జారీ చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి గిరిజనులపై దాడులను అరికట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అరికట్టాలని గిరిజన అభ్యర్థులకు పోలీసు ఉద్యోగాల దరఖాస్తు ప్రక్రియలో ఏజెన్సీ ధ్రువపత్రాలు కీలకంగా ఉన్నందున వాటి జారీ విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది రమేష్ నాయక్ బానోత్, జిల్లా అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ భూక్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు మోహన్ నాయక్, నరేష్ నాయక్, మలోత్ బాలు నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షుడు జబ్బర్లాల్, జంపన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గణిత ఉపాధ్యాయుల డైరీ ఆవిష్కరించిన డీఈవో



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 25 ప్రభాతవార్త:

డీఈవో వాసంతి సోమవారం తన కార్యాలయంలో గణిత ఉపాధ్యాయుల డైరీని ఆవిష్కరించారు.. డిఇఒ మాట్లాడుతూ... గణిత ఉపాధ్యాయుల ద్వారా రూపొందించిన ఈ డైరీ ముఖ్యంగా ఆరోవ తరగతి నుండి పదవ తరగతి చదివే గణిత శాస్త్ర విద్యార్థులకు అనేక అంశాలు నేర్చుకునే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. ఇందులో గణిత శాస్త్ర ఫార్ములా ల తో పాటు, ఖాన్ అకాడమీ మరియు శిక్ష కోపైలెట్ మొదలగు డిజిటల్ మాధ్యమాలకు సంబంధించిన అంశాలను కూడా పొందుపరచడం జరిగింది అని తెలిపారు.టీ ఏం ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ మాట్లాడుతూ ఈ డైరీ విద్యార్థులకే కాకుండా గణిత శాస్త్రం బోధించే ప్రతి ఉపాధ్యాయులకు ఎంతో తోడ్పడును అందిస్తుందని కొనియాడారు. ఏజిసిఈ మాధవరావు మాట్లాడుతూ... పాఠశాలల్లో మానిటరింగ్ చేసేటప్పుడు ఈ టీచింగ్ డైరీ చాలా ఉపయోగంగా ఉంటుంది అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఫల్గుణ, జిల్లా కోశాధికారి లింగయ్య, ఎకడమిక్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు , జిల్లా మహిళా కార్యదర్శులు శ్రీమతి ప్రతిమ, కరుణ, దస్తగిరి, గణిత ఉపాధ్యాయులు వెంకటేశ్వర రావు, భాస్కర్, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం విజయవంతం

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 25,ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన వనమహోత్సవం కార్యక్రమంను అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా విజయవంతంగా మంగళవారం నిర్వహించారు. వృక్ష సంపద అభివృద్ధితో పచ్చదనం పెంపొందించేందుకు నిర్వహించిన సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంను ప్రతి గ్రామపంచాయతీల్లోని ఖాళీ ప్రభుత్వ స్థలాలు. ప్రభుత్వ కళాశాలలు పాఠశాలల్లోని పరిసరాల్లో విద్యార్థులు గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు. నాయకులు. గ్రామపం చాయతీ సిబ్బంది. ఇందిరా క్రాంతి పథం సిబ్బందిని భాగ స్వామ్యం చేసి. అధికారులు ఉపాధ్యాయులు కలిసి వివిధ రకాలు మొక్కలును నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీడీవో ధరావత్ లక్ష్మీరాజేశ్వరి, ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్, ఇంచార్జ్ ఎంపీఓ ఇబ్రహీం, వివిజి రాజీ పథకం ఏపీఓ ప్రమీళ, ఐకెపి ఎపిఎం నాగేశ్వరరావు, గ్రామ పంచాయతీల సెక్రటరీలు,కమ్యూనిటీ కోఆర్డినేటర్లు చింతయ్య, జ్యోతి,వివిజి రాజీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీను, జ్యోతి, పద్మ, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త:

విద్యారంగాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ విమర్శించారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మంచుపల్లి మండల కేంద్రంలోని మొహమ్మద్ రజబ్ అలీ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.కె. షాహిద్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో గత ఏడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.10,814 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. బకాయిలు విడుదల కాకపోవడంతో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఏఎన్ఎంలు, వర్కర్లను పూర్తిస్థాయిలో నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, 27 పాఠశాలలను మూసివేయడం, వేలాది పాఠశాలలను కుదించే చర్యలను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. విద్యారంగ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించకపోతే విద్యార్థులను ఏకం చేసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు కోరిమి సంజయ్, మర్మం ఉమామహేశ్వర్, నాయకులు హసిని, శ్యామల, స్వరాంజలి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పర్యావరణ స్ఫూర్తి పెంపొందించాలి..

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 25 ప్రభాతవార్త:

ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్తగూడెంలో విద్యానగర్ గ్రామపంచాయతీ సహకారంతో ఎన్ఎస్ఎస్ జీజేసీ కొత్తగూడెం ఆధ్వర్యంలో మంగళవారం వనమోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో అధికారులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. కార్యక్రమానికి చుంచుపల్లి మండల ఎంపీడీవో సుభాషిని, విద్యానగర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మురళి, విలేజ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ కె. రమేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బండి వెంకటేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ సముద్రాల శ్రీనివాస్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యార్థులు మొక్కల సంరక్షణపై అవగాహన పెంపొందించుకుని, సమాజంలో పచ్చదనం పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.

# ఆర్టీసీ ఒప్పందాలు తక్షణమే అమలు చేయాలి: కార్పొరేటర్ శ్రావణి.



సుజాతనగర్ ఆగస్టు 25 ప్రభాతవార్త.

సమ్మె సమయంలో ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం కుదుర్చుకున్న ఒప్పందాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీజేఎంయూ డిగిగి ఆధ్వర్యంలో నిరాహార దీక్షా శిబిరం కొత్తగూడెం బస్టాండ్ ప్రాంగణం నందు మంగళవారం ప్రారంభించారు. 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి ముఖ్య అతిథిగా హాజరై ఈ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకొని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు సాగిస్తున్న ఈ పోరాటాన్ని "దేశభక్తి గీతం"గా శ్రావణి అభివర్ణించారు.కార్మికులకు తగిన పని భద్రత కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు.కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనలో భుజం భుజం కలిపి పోరాడతానని, తమ సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, సిఐటియు కొత్తగూడెం టౌన్ కన్వీనర్ భూక్యా రమేష్, టీజేఎంయూ డిపో నాయకులు శామ్యూల్, బత్తుల నాగేశ్వరరావు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు కొత్తపల్లి రమేష్ బాబు, శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# మొక్కను నాటిన మార్నింగ్ వాకర్స్..



.కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త:

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని ప్రకాశం స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు యం.ఎస్. ఫణి, మాట్లాడుతూమొక్కను నాటడం ఒక కార్యక్రమం మాత్రమే కాదు.. దానిని సంరక్షించడం మన సామాజిక బాధ్యత" అని అన్నారు. సెక్రటరీ మైనేని మోహన్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, ఉష్ణోగ్రతల పెరుగుదల వంటి సమస్యలను ఎదుర్కోవాలంటే పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షులు డాక్టర్ బత్తుల కృష్ణయ్య మనం నాటే ప్రతి మొక్క రేపటి తరాలకు మనం అందించే విలువైన బహుమతి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, వాకర్స్ పాల్గొని మొక్కల సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. వన మహోత్సవంలో భాగంగా అసోసియేషన్ అధ్యక్షుడు యం.ఎస్. ఫణి, సెక్రటరీ మైనేని మోహన్ రావు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ బత్తుల కృష్ణయ్య, ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ పి. వెంకటేశ్వర్ రావు, ప్రొఫెసర్ యర్రం చిన్నప్పయ్యతో పాటు పలువురు వాకర్స్ ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల మొక్కలను నాటారు ల

# అంగన్వాడి కేంద్రాల్లో మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త:

వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలంలోని అమాలి కాలనీ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం వనమహోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన్ కార్యక్రమంలో పాల్గొని అంగన్వాడి కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి అంగన్వాడి కేంద్రం పరిసరాల్లో తప్పనిసరిగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని, వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అంగన్వాడి టీచర్లు, ఆయాలు మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పోస్తూ వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## మొహియుద్దీన్ ఆశయాల సాధనకు ఉద్యమించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త:

మఖ్దూం మొహియుద్దీన్ అందించిన విప్లవ కవిత్వం, ఉద్యమ స్ఫూర్తి నేటికీ ప్రజలను పోరాటాల వైపు నడిపిస్తున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు, కార్మిక నేత మఖ్దూం మొహియుద్దీన్ వర్ధంతి సందర్భంగా మంగళవారం కొత్తగూడెంలోని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ.. నైజాం రాచరిక, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో మఖ్దూం కీలక పాత్ర పోషించారని కొనియాడారు. కార్మిక ఉద్యమ నిర్మాతగా సింగరేణి గని కార్మికుల పక్షాన నిలిచి రాజీలేని పోరాటాలు చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో నాయకులు వంగ వెంకట్, హుమాయున్, కత్తెర రాములు ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కే ఫహీం, భూక్య శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, ఎర్రబెల్లి శంకర్, జర్పుల ఉపేందర్, షాహేద్, జలీల్, సోమయ్య, మిరియాల రాము, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతం

## : సర్పంచ్ పూనెం కృష్ణ



**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:** దివ్యాంగులకు సేవ చేసే అవకాశం లభించడం పూర్వజన్మ సుకృతమని భద్రాచలం గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణ అన్నారు. మంగళవారం భద్రాచలం మండల స్థాయిలో నిర్వహించిన దివ్యాంగుల ఆటల పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా భద్రాచలం తహసీల్దార్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వారి ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ భవిత కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం మండల స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించడం, అందుకు భారీగా స్పందన రావడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.భద్రాచలం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని టి. రమ మాట్లాడుతూ తమ పాఠశాల ప్రాంగణంలో భవిత కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. వారికి మరింత మెరుగైన సేవలు అందించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.వార్డు మెంబర్ రమణ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన సహాయం, ప్రోత్సాహం అందిస్తూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పీఈడీలు ఏ. అనిత, వై. దిలీప్, పి. సోమేశ్వరరావు, కే. కిషోర్, పి. నాగరాజు, మండల రిసోర్స్ పర్సన్ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మొత్తం 14 అంశాల్లో దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విజేతలకు మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని టి. రమ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విజేతలను నిర్వాహకులు, ఉపాధ్యాయులు అభినందించారు




# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (ఆగస్టు 24)**



దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్న బండిరేవు గ్రామ పంచాయతీలో నున్న సుంకర కాలనీకి చెందిన కాశీబోయిన యాకయ్య అఖిల్ (37) అనే వ్యక్తి చేపల వేటకు వెళ్లి మృతి చెందాడు మృతుడు అ ఖిల్ ఆదివారం చేపల వేటకు ఇంటి వద్ద నుంచి వెళ్లి తిరిగి రాలేదు ఈ క్రమంలో పెద్ద నల్లబెల్లి పంచాయతీలో ఉన్న స్మశాన వాటిక సమీపంలో చిన్న కాలువలో మంగళవారం శవమై కనిపించాడు దీంతో స్థానికులు కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందించారు దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఇదిలా ఉండగా మృతుడు యాకయ్య కు మూర్ఛ వ్యాధి ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు

# సర్ 2026పై ఓటర్లకు అవగాహన

## 27న పోలింగ్ కేంద్రాల్లో
## ముసాయిదా ఓటరు జాబితా
## పేర్లు లేని వారు ఫారం-6..
## అభ్యంతరాలకు ఫారం-7..
## సవరణలకు ఫారం-8

**భద్రాచలం, ఆగస్టు 25 (ప్రభాతవార్త):** సర్-2026 ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా భద్రాచలం మండల పరిధిలోని బిఎల్ఓ లు, బిఎల్ఓ సూపర్వైజర్లతో మంగళ వారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై వారికి పలు సూచనలు, మార్గదర్శకాలు అందజేశారు. ముసాయిదా ఓటరు జాబితాను ఈ నెల 27వ తేదీన భద్రాచలం పరిధిలోని 44 పోలింగ్ కేంద్రాల వారీగా ప్రచురించనున్నట్లు భద్రాచలం తహసీల్దార్ తెలిపారు. ముసాయిదా జాబితాలో నమోదైన ఓటర్ల వివరాలను పరిశీలించి, ప్రజలకు అవసరమైన విధంగా మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితాలో అర్హత ఉన్నప్పటికీ పేరు నమోదు కాకపోతే ఫారం-6 ద్వారా పేరు చేర్చుకునేందుకు, ఓటరు జాబితాలోని పేరుపై అభ్యంతరం లేదా తొలగింపు కోరితే ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే పేరు, చిరునామా తదితర వివరాల్లో తప్పులు ఉంటే ఫారం-8 ద్వారా సవరణలు చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ ప్రక్రియలో బిఎల్ఓ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో ఓటర్లకు అందుబాటులో ఉండి వారి సందేహాలను నివృత్తి చేయాలని తహసీల్దార్ సూచించారు. ఓటరు జాబితాలో తమ పేరు, వివరాలను ప్రతి ఒక్కరూ పరిశీలించుకుని, ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే నిర్ణీత ప్రక్రియలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సర్-2026 ప్రక్రియలో అర్హులైన ప్రతి ఓటరుకు తమ ఓటు హక్కు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రవికుమార్ సూచించారు.

# గుండెపోటుతో యువకుడు మృతి

**దుమ్ముగూడెం : ప్రభాతవార్త (ఆగస్టు 24)**



దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్న బండి రేవు గ్రామ పంచాయతీలో నున్న ఎస్సీ కాలనీ కి చెందిన నల్లగట్ల సాగర్ (25) అనే యువకుడు మంగళవారం గుండె పోటుతో మృతి చెందాడు మధ్యాహ్నం ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు భద్రాచలం తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు మృతి చెందిన సాగర్ గ్రామంలో అందరికి సుపరిచితుడు కావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి పలువురు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు

# కాంగ్రెస్‌పై అనవసర ఆరోపణలు మానుకోవాలి

## వ్యక్తిగత కేసును పార్టీకి
## ఆపాదించడం సరికాదు
## జిల్లా అధికార ప్రతినిధి
## పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీపై మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తనపై నమోదైన వ్యక్తిగత కేసును కాంగ్రెస్ పార్టీకి, పార్టీ నాయకత్వానికి ఆపాదిస్తూ రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. తనపై కేసు పెట్టిన మహిళకు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదనే విషయం రేగా కాంతారావుకు స్పష్టంగా తెలిసినా, కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేయడం రాజకీయంగా దిగజారుడు చర్య అని విమర్శించారు. "నిప్పు లేనిదే పొగ రాదు.. గుమ్మడికాయ దొంగలు ఎవరంటే భుజాలు తడుముకున్నట్లుగా వ్యవహరించడం మానుకోవాలి" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. వ్యక్తిగత వ్యవహారాలను రాజకీయ అంశాలతో ముడిపెట్టి కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం వల్ల ప్రజల్లో అయోమయం సృష్టించడం తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ఈ కేసుతో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదనే విషయం నియోజకవర్గ ప్రజలకు మాత్రమే కాకుండా రాష్ట్ర ప్రజలకు కూడా తెలుసని పేర్కొన్నారు. ప్రజల తీర్పును ఆత్మపరిశీలన చేసుకోవాలి నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడు తున్న రేగా కాంతారావు.. గత ఎన్నికల్లో ప్రజలు తనను 34,500 ఓట్ల భారీ మెజారిటీతో ఎందుకు ఓడించారో ముందుగా ఆత్మపరిశీలన చేసు కోవాలని పోతిరెడ్డి సూచించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా ప్రతి అంశాన్నీ రాజకీయంగా చిత్రీకరించడం సరికా దన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి ఉందని, ప్రస్తుత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు.అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యనియోజకవర్గంలో బీటీపీఎస్ పవర్ ప్లాంట్, సీతారామ ప్రాజెక్టు, మారేళ్లపాడు ప్రాజెక్టు వంటి పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పోతిరెడ్డి తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై నిర్మాణాత్మ కంగా మాట్లాడకుండా వ్యక్తిగత ఆరోపణలు, విమర్శలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎవరు కృషి చేస్తున్నారో ప్రజలే గమనిస్తున్నారని చెప్పారు. కార్యకర్తలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి రాజకీయ ప్రత్యర్థులపై కేసులు పెడుతున్నారంటూ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా రేగా కాంతారావు మాట్లాడటం సరికాదని పోతిరెడ్డి అన్నారు. గతంలో టీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై కేసులు పెట్టారంటూ ఇప్పుడు ఆరోపణలు చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని సూచించారు. "వ్యక్తిగత కేసుకు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదనే విషయం మీకు తెలుసు. నియోజకవర్గ ప్రజలకు కూడా తెలుసు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీని ఇందులోకి లాగడం ఎందుకు?" అని ప్రశ్నించారు.కక్ష సాధింపు రాజకీయాలకు కాంగ్రెస్ దూరంరేగా కాంతారావుపై కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి కక్ష సాధింపు లేదని పోతిరెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయన మాజీ ఎమ్మెల్యే మాత్రమేనని, ఆయనపై కక్ష సాధించాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి ఏముందని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే అంతిమమని, ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాల్లో ఆరోగ్యకరమైన విమర్శలు ఉండాలని, అయితే వ్యక్తిగత వ్యవహారాలను రాజకీయ పార్టీకి ఆపాదించడం మాత్రం సరికాదన్నారు. రేగా కాంతారావు ఇకనైనా నిరాధార ఆరోపణలు, అనవసర విమర్శలు మానుకుని నియోజకవర్గ అభివృద్ధికి నిర్మాణాత్మక సూచనలు చేస్తే స్వాగతిస్తామని పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బాదం వెంకటేశ్వర్ రెడ్డి, మంద నాగరాజు, బానోత్ పద్మ, బొర్ర సుభద్ర పుణ్యం సురేంద్ర, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మరంవెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తే రాజకీయ అడుగులకు పునాది

**ప్రజాసేవే పరమావధిగా, తండ్రి వారసత్వంగా**

**మొగిలిశెట్టి నరేష్ రాజకీయం ఆరంగేటం**

**బీసీల హక్కులకై సమరం - శాసనసభ వైపు అడుగులు**





ఖమ్మం అర్బన్, (ప్రభాతవార్త )
కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ రఘునాథపాలెం

మండల నా యకుడిగా పేద ప్రజల హక్కుల కోసం పోరాడిన మొగిలిశెట్టి ముత్తయ్య రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకుని, ఆయన తనయుడు మొగిలిశెట్టి నరేష్ ప్రజాక్షేత్రంలో అంచలంచెలుగా ఎదుగుతున్నారు. తండ్రి అందించిన ఆదర్శాలు, నిబద్ధతతో చిన్నతనం నుంచే సామాజిక స్పృహను పెంపొందించుకున్న నరేష్, నేడు రఘునాథపాలెం మండలంలో అందరి నోళ్లలో నానుతున్న యువ నాయకుడిగా మారారు.

**ఉద్యమ నేల నుంచి ప్రజా సమస్యల పోరాటం వరకు..**

ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, ఈర్లపూడి గ్రామంలో 1991 ఏప్రిల్ 25న జన్మించిన నరేష్, స్వగ్రామంలో ప్రాథమిక విద్యను అభ్యసించారు. అనంతరం ఖమ్మం శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, మల్టీమీడియా రంగంపై ఉన్న ఆసక్తితో ఆ కోర్సును కూడా దిగ్విజయంగా పూర్తి చేశారు. అనుకున్న లక్ష్యా న్ని సాధించే వరకు విశ్రమించని మనస్తత్వం ఆయన సొంతం... రాజకీయ అధికారంతోనే సమస్యలకు శాశ్వత పరిష్కారం.

రాజకీయ అధికారంతోనే ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనే బలమైన నమ్మకంతో, 2013 తెలంగాణ మలిదశ ఉద్యమంలో యువ నాయకుడిగా, మండల యువత అధ్యక్షుడిగా క్రియాశీలక పాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ పిలుపు మేరకు అనేక ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొని, కేసులకు అంజకుండా తెలంగాణ ఆకాంక్ష సాధన లో తనవంతు పాత్ర పోషించారు. ఈర్లపూడి నుంచి రాజకీయ ప్రస్థానం.. భవిష్యత్తుపై బలమైన ఆశలు రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో జన్మించిన మొగిలిశెట్టి నరేష్ ఏదైనా సాధించాలని నిర్ణయించు కుంటే అది పూర్తయ్యే వరకు వెనుకడుగు వేయకపోవడం నరేష్ వ్యక్తి త్వంలో ప్రధాన లక్షణం గా ఆయనను దగ్గరగా చూసి నవారు చెబుతున్నారు. తెలంగాణ ఉద్య మంలో యువకుడిగా పాల్గొన్న ఆయన, అనంతరం రాజకీయాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావచ్చనే ఆలోచనతో క్రియాశీల రాజకీయాల్లో తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ప్రజల మధ్య తిరుగుతూ వారి కష్టాలు, సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేయాలన్నదే తన లక్ష్యమని నరేష్ పలుమార్లు స్పష్టం చేస్తున్న ట్లు అనుచరులు చెబు తున్నారు. ముఖ్యంగా యువ తకు రాజకీయాల్లో అవకాశాలు పెరగాలని, బీసీ వర్గాలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం లభించాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో అనుకూల పరిణామాలు చోటుచేసుకుని, భవిష్యత్తులో రాజకీయ అవకాశం లభిస్తే ప్రజల కోసం శాసనసభ వేదికగా పనిచేయాలనే ఆశయాన్ని నరేష్ తన సన్నిహితుల వద్ద వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. అయితే ఎమ్మెల్యే అభ్యర్థిత్వం లేదా సీటు విషయంలో ప్రస్తుతం అధికా రిక ప్రకటన ఏదీ వెలువడలేదు.

**బీసీల హక్కులకై సమరం - శాసనసభ వైపు అడుగులు..**

ప్రస్తుతం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రల ఆశీస్సులతో నరేష్ క్రియాశీల రాజకీయాల్లో కొనసా గుతు న్నారు. బీసీల జనాభా దామాషా ప్రకారం 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమల వ్వాలని, సమా జంలో వెనుకబడిన వర్గాలకు తగిన ప్రాతినిధ్యం దక్కాలని ఆయన క్షేత్రస్థాయిలో గళమెత్తు తున్నారు. తెలంగాణ ఉద్యమ రథసారథి కెసిఆర్ లాంటి మహా నాయకుల బాటలో నడుస్తూ, భవిష్యత్తులో బీసీ రిజర్వేషన్ల ప్రక్రి య ద్వారా శాసనసభ సభ్యుడిగా (ఎమ్మెల్యేగా) ప్రజలకు సేవ చేసే అవకాశం వస్తే.. రఘునాథ పాలెం రూపురేఖలను మార్చేందుకు, నిరుపేదల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నరేష్ స్పష్టం చేస్తున్నారు. ఒక మంచి భవి ష్యత్తు ఉన్న యువ నాయకుడిగా ఆయన చూపుతున్న నిబద్ధతపై రఘునా థపాలెం ప్రజలు, బీసీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తు న్నాయి.

# భూ సేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలను వేగంగా పరిష్కరించాలి

**రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**



కొత్తగూడెం, ఆగష్టు 25 ప్రభాతవార్త:
రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం- పునరావాస పునరుద్ధరణ (ఆర్అండ్ఆర్), అటవీ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఐడీఓసీ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియను చీఫ్ ఇంజినీర్లు సవాల్‌గా తీసుకుని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.

రెవెన్యూ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు పెండింగ్ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరిన నిధులు అర్హులైన లబ్ధిదారులకు త్వరగా చేరేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తూ భూమిని సకాలంలో సేకరించాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని మంత్రి సూచించారు. అవసరమైన అంశాలను తన దృష్టికి నేరుగా తీసుకురావాలని కలెక్టర్లను ఆదేశించారు. కలెక్టర్లు నీటిపారుదల శాఖ కార్యదర్శితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులతో మాట్లాడుతూ... జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ అవార్డులు, టోకెన్లు, పరిహారం చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. భూసేకరణకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి, అర్హులైన రైతులు, నిర్వాసితులకు నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల పనులకు భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలు అవరోధంగా మారకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన చోట సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నీటిపారుదల, భూ సేకరణ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కళాశాలల్లో మాయాజాలం

**అనుభవం లేని అధ్యాపకులతో విద్య బోధన**

**నర్సింగ్ కళాశాలలో బోగస్ అడ్మిషన్లు?**

**హాజరు లేకున్నా సర్టిఫికెట్ల ఇస్తామంటూ ప్రచారం**

**పేద విద్యార్థుల నుంచి భారీ గా ఫీజుల వసూళ్లు**

**ప్రభుత్వ సొమ్ముకు కన్నం**



**ఖమ్మం ప్రభాతవార్త :**
**నర్సింగ్ విద్య అంటే కేవలం ఒక సర్టిఫికెట్ పొందే కోర్సు కాదు.. ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న రోగులకు సేవలందించే అత్యంత బాధ్యతాయుతమైన వృత్తికి పునాది. ఖమ్మం జిల్లాలో కొందరు వ్యక్తులు నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం నుంచి వచ్చే సొమ్మును అడ్డదారిలో జేబులో వేసుకుంటున్నారు. ఖమ్మంలో కొన్ని నర్సింగ్ కళాశాలల్లో నాణ్యమైన విద్యాబోధన, ప్రాక్టికల్ శిక్షణ, అర్హత కలిగిన బోధనా సిబ్బంది వంటి అంశాలు ప్రశ్నార్థకంగా మారుతున్నా యన్న ఆరోపణలు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని భారీ గా ఫీజులు వసూలు చేస్తూ.. చదువుపై పెద్దగా శ్రద్ధ అవసరం లేదని, చివరకు సర్టిఫికెట్లు అందుతాయని మాయమాటలు చెబుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.**

**బోగస్ అడ్మిషన్లతో ప్రభుత్వ ప్రయోజనాలు?**

కొన్ని కళాశాలల్లో విద్యార్థుల వాస్తవ హాజరు, తరగతుల నిర్వహణ, ప్రాక్టికల్ శిక్షణ వంటి అంశాలపై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో బోగస్ అడ్మిషన్లకు అవకాశం ఏర్పడుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల సంఖ్యను కాగితాలపై చూపించి ప్రభుత్వ పథకాలు, రాయితీలు లేదా ఇతర ప్రయోజనాలు పొందుతున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఇలాంటి ఆరోపణలు నిజమా? కాదా? అన్నది సంబంధిత అధికారులు సమగ్రంగా తనిఖీ చేసి తేల్చాల్సిన అవసరం ఉంది. కళాశాలల్లో నమోదైన విద్యార్థుల సంఖ్య, వాస్తవంగా తరగ తులకు హాజరవుతున్న వారి సంఖ్య, ఫీజు చెల్లింపుల వివరాలు, హాస్టల్ రికార్డు లు, హాజరు పట్టికలు, పరీక్షలకు హాజరైన విద్యార్థుల వివరాలను సమన్వయం చేసి పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**అర్హత కలిగిన అధ్యాపకులు లేకుండా విద్యాబోధన**

నర్సింగ్ విద్యలో తరగతి గది బోధన తో పాటు క్లినికల్ ట్రైనింగ్‌కు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. రోగుల సంరక్షణ, మందుల వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో స్పందన, ప్రాథమిక వైద్య విధానాలు వంటి అంశాల్లో విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణ అవసరం. అర్హత కలిగిన అధ్యాపకులు, అవసరమైన మౌలిక వసతులు, తగిన క్లినికల్ శిక్షణ లేకుండా కేవలం పరీక్షలు రాయించడం ద్వారా నర్సింగ్ విద్య పూర్తవుతుందని భావించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమే. కొన్ని కళాశాలల్లో అవసరమైన స్థాయిలో బోధనా సిబ్బంది అందుబాటులో లేరని, ఉన్న సిబ్బందితోనే పేరుకే తరగతులు నిర్వహిస్తున్నారన్న ఫిర్యాదులు ఉంటే వాటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. ముఖ్యంగా బోధనా సిబ్బంది అర్హతలు, వారి హాజరు, తరగతుల టైమ్‌టేబుల్, క్లినికల్ శిక్షణ వివరాలను తనిఖీ చేయాల్సిన అవసరం ఉంది. 'చదవకపోయినా సర్టిఫికెట్ వస్తుంది' అనే ప్రచారం ప్రమాదకరంనర్సింగ్ కోర్సులో చేరే విద్యార్థుల్లో చాలామంది గ్రామీణ, పేద, మధ్యతరగతి కుటుం బాలకు చెందినవారే. ప్రభుత్వ లేదా ప్రైవేటు రంగంలో ఉద్యోగం పొందాలనే ఆశతో తల్లిదండ్రులు తమ శక్తికి మించి ఖర్చు చేసి పిల్లలను నర్సింగ్ విద్యలో చేర్పిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 'నిత్యం కళాశాలకు రావాల్సిన అవసరం లేదు', 'చదువుపై ఎక్కువగా ఒత్తిడి అవసరం లేదు', 'చివరకు సర్టిఫికెట్ వచ్చేస్తుంది' వంటి హామీలు ఇస్తే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. విద్యార్థి నైపుణ్యాలు పెరగకుండానే సర్టిఫికెట్ పొందితే, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాల విషయంలోనే కాకుండా రోగుల ప్రాణాలకు సంబంధించిన సేవల్లో కూడా తీవ్రమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఫీజుల భారంతో పేద విద్యార్థులపై ఒత్తిడిఒకవైపు ఉన్నత విద్య ఖర్చులు పెరుగుతుండగా.. మరోవైపు నర్సింగ్ కోర్సుల పేరుతో వివిధ రకాల ఫీజులు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ట్యూషన్ ఫీజుతో పాటు ఇతర ఛార్జీల పేరుతో తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు, కళాశాలలు వసూలు చేస్తున్న వాస్తవ ఫీజులు, విద్యార్థులకు అందిస్తున్న రసీదులు వంటి అంశాలపై సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహిస్తే వాస్తవ పరిస్థితి స్పష్టమవుతుంది.

**ఫీజుల పేరుతో అదనపు వసూలు**

ఫీజుల పేరుతో అదనపు ఖర్చులు జోడించి ఇష్టానుసారంగా ఫీజులు వసూళ్లకు పాల్పడుతున్నారు. అటువంటి కళాశాలపై ఉన్నతాధికారులు దృష్టికి కేంద్రీకరించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. విద్యార్థులకు రసీదులు ఇస్తున్నారా? లేదా కంప్యూటర్లో పరిశీలించాలి. అధికారుల తనిఖీలు కాగితాలకే పరిమితం కాకూడదుప్రైవేటు నర్సింగ్ కళాశాలలపై తనిఖీలు నిర్వహించే సమయంలో కేవలం రికార్డులు పరిశీలించి వెళ్లిపోకుండా.. ఆకస్మిక తనిఖీలకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. తరగతి గదుల్లో వాస్తవంగా విద్యాబోధన జరుగుతోందా? అర్హత కలిగిన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారా? విద్యార్థుల హాజరు ఎలా ఉంది? క్లినికల్ శిక్షణకు సరైన ఏర్పాట్లు ఉన్నాయా? కళాశాలలో మౌలిక వసతులు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నిబంధనలు పాటించని బోగస్ కళాశాలలపై ప్రభుత్వం కఠిన వ్యవహరించాల్సిన అవసరం ఉంది. నర్సింగ్ విద్యను వ్యాపారంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు నిజమైతే ఉన్నతాధికారులు ఏం చేస్తున్నట్లు?. నిబంధనలు ఉల్లంఘించిన కళాశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం కలగకుండా తగిన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి. ఒక కళాశాలపై వచ్చిన ఆరోపణల ఆధారంగా మొత్తం నర్సింగ్ విద్యా రంగాన్ని అనుమానించడం కూడా సమంజసం కాదు. నర్సింగ్ విద్యార్థి చేతిలో ఉండాల్సింది కేవలం సర్టిఫికెట్ కాదు.. సమాజానికి సేవ చేసే నైపుణ్యం. పేద, మధ్యతరగతి కుటుంబాలు అప్పులు చేసి తమ పిల్లలను నర్సింగ్ విద్యలో చేర్పిస్తున్న నేపథ్యంలో వారి ఆశలను వ్యాపార ప్రయోజనాలకు బలి కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఖమ్మం జిల్లాలోని నర్సింగ్ కళాశాలలపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, విద్యాబోధన ప్రమాణాలు, సిబ్బంది అర్హతలు, విద్యార్థుల హాజరు, క్లినికల్ శిక్షణ, ఫీజుల వసూళ్లు, ప్రభుత్వ రాయితీల వినియోగంపై పూర్తి స్థాయి నివేదికను ప్రజల ముందు ఉంచాలి.

**ప్రభుత్వ రాయితీలు "ప్రసాదంలా" మింగేస్తున్నారు**

నర్సింగ్ కళాశాలల ముసుగులో కొందరు నిర్వాహకులు కళాశాలల నిర్వహణ పై దృష్టి పెట్టకుండా విద్యార్థులకు వచ్చే రాయితీలు కళాశాలలకు మంజూరు కావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ వంటి రాయితీలపై దృష్టి కేంద్రీకరించి ప్రభుత్వ సొమ్మును కొందరు ప్రసాదముల మింగేస్తున్నారు. ఆ సొమ్ము కోసం పడరాని పాట్లు పడుతూ పైరవీలు సాగిస్తున్నారు. విద్య పేరుతో వ్యాపారం కాదు.. నైపుణ్యంతో కూడిన నర్సింగ్ విద్యే లక్ష్యంగా మారాలి. ఉన్నత అధికారులు తక్షణమే నర్సింగ్ కళాశాలల పనితీరుపై తనిఖీలు చేసి నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పోలీసు ఉద్యోగాలకు ఉచిత కోచింగ్



**యువత సద్వినియోగం చేసుకోవాలి**

**7,437 పోలీసు ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడి**

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
పోలీసు శాఖలో 7,437 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిరుద్యోగ యువతకు జిల్లా పోలీసు శాఖ శుభవార్త అందించింది. పోలీసు ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత సెమీ రెసిడెన్షియల్ కోచింగ్ అందించనున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. సివిల్, ఏఆర్, టీజీఎస్పీతో పాటు ఎస్పీఎఫ్, జైళ్ల శాఖ, ఫైర్ విభాగాల్లోని ఖాళీలను భర్తీ చేయనున్న నేపథ్యంలో జిల్లాలోని పేద, గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల యువతకు ఈ అవకాశాన్ని అందుబాటు లోకి తీసుకొచ్చినట్లు ఎస్పీ పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో రాత పరీక్షకు శిక్షణ, పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఉచిత ఫిజికల్ ట్రైనింగ్ అందించడంతో పాటు మధ్యాహ్న భోజన సదుపాయం కూడా కల్పించనున్నట్లు తెలిపారు. ఈనెల 31 వరకు దరఖాస్తులుపోలీసు ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆగస్టు 26 నుంచి 31వ తేదీ వరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో అందుబాటులో ఉండే దరఖాస్తు ఫారాన్ని పూర్తి వివరాలతో నింపి సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు విద్యార్హతలకు సంబంధించిన స్టడీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను జత చేయాలని తెలిపారు. మహిళా అభ్యర్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. ఐదు పట్టణాల్లో స్క్రీనింగ్ టెస్ట్‌కోచింగ్ కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్నందున అర్హత, ప్రతిభ ఆధారంగా పారదర్శకంగా అభ్యర్థులను ఎంపిక చేసేందుకు సెప్టెంబర్ 6న కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, భద్రాచలం, మణుగూరు పట్టణాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు కోచింగ్ ప్రారంభ తేదీ, శిక్షణా కేంద్రం తదితర వివరాలను మీడియా ద్వారా అధికారికంగా వెల్లడిస్తామని చెప్పారు. మరిన్ని వివరాలకు ఎస్‌బీ2 ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌ను 8712682013 నంబర్‌లో సంప్రదిం చవచ్చు. "పోలీసు ఉద్యోగాన్ని లక్ష్యంగా పెట్టుకున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. క్రమశిక్షణతో కృషి చేసి తెలంగాణ పోలీసు శాఖలో ఉద్యోగం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి. జిల్లా పోలీసు శాఖ అందిస్తున్న ఉచిత కోచింగ్‌ను ప్రతి అభ్యర్థి వినియోగించుకోవాలి" అని ఎస్పీ రోహిత్ రాజు ఆకాంక్షించారు.

# నీట్-పీజీ పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**ఆగస్టు 30న 17,627 మంది అభ్యర్థులతో 56 కేంద్రాల్లో నీట్-పీజీ పరీక్ష**

**ఎంపిక చేసిన ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతతో అభివృద్ధి చేసి 'బ్రాండ్ తెలంగాణ'ను ప్రపంచస్థాయిలో బలోపేతం చేయాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్-పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నీట్ పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి పాలసీ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం లోటు వర్షపాతం నమోదైందని, వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం సెప్టెంబర్ చివరి వరకు పెద్దగా వర్షాలు కురిసే అవకాశం లేదని, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు, సాగునీరు, తాగునీటి లభ్యత, తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు నీట్-పీజీ పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. అభ్యర్థులు నిర్దేశిత రిపోర్టింగ్ సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధం, విద్యుత్, జన రేటర్ బ్యాకప్, వెలుతురు, వెంటిలేషన్ వంటి మౌళిక సదుపాయాలు సిద్ధంగా ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సీఎస్ సూచించారు. పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ కు తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు అభ్యర్థుల గుర్తింపు, ఫ్రిస్కింగ్‌ను నిబంధనల ప్రకారం నిర్వహించాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, ఏఐ గ్లాసెస్, స్పై కెమెరాలు, తదితర నిషేధిత వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని, ప్రశ్నాపత్రాల భద్రత, గోప్యతకు పూర్తి రక్షణ కల్పించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్, నోడల్ అధికారుల ద్వారా పరీక్షా కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సంబంధిత శాఖల సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. తెలంగాణను దేశ, విదేశీ పర్యాటకులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా తీర్చిదిద్ది తెలంగాణను ప్రపంచస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని తెలిపారు. ప్రతి జిల్లాలోని ప్రత్యేక పర్యాటక ప్రాంతాల పరిధిలో ఉన్న ఆధ్యాత్మిక, చారిత్రక, వారసత్వ, ఎకో టూరిజం, హస్తకళలు, జల పర్యాటక ప్రాంతాలను గుర్తించి, వాటిని అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందిం చాలని సీఎస్ ఆదేశించారు. పర్యాటక ప్రాం తాలకు రహదారులు, పార్కింగ్, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, శుభ్రత, సూచిక బోర్డులు, ఇతర సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ప్రతి ప్రత్యేక పర్యాటక ప్రాంతానికి స్పష్టమైన అభివృద్ధి కార్యాచరణ, బాధ్యతలు, కాలపరిమితి రూపొందించి పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సీఎస్ సూచించారు. స్థానిక కళలు, హస్తకళలు, స్థానిక ఆహారం, సంస్కృతికి ప్రాధాన్యత నిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, హోమ్‌స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలని తెలిపారు. పర్యాటక ప్రాంతాల సహజ, చారిత్రక ప్రత్యేకతలను కాపాడుతూ పర్యావరణ హితంగా అభివృద్ధి చేయాలని, ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాలను ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దేందుకు కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. తెలంగాణ సంస్కృతి, కళలు, హస్తకళలు, చారిత్రక వారసత్వం, స్థానిక ఆహారం, పండుగలు, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సీఎస్ తెలిపారు. ఫెయిర్లు, ఫెస్టివల్స్, వారసత్వ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి రాష్ట్ర ప్రత్యేకతను చాటాలని సూచించారు. సమగ్ర తెలంగాణ పర్యాటక పోర్టల్, కృత్రిమ మేధ ఆధారిత ప్రయాణ ప్రణాళికలు, రియల్‌టైమ్ డేటా వ్యవస్థల ద్వారా పర్యాటకులకు సులభతరమైన సేవలు అందించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, వ్యర్థ రహిత పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, డిఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, పోలీస్, నీట్ పిజీ పరీక్ష సంబంధిత అధికారులు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం పునః స్థాపనకు అనుమతి ఇప్పించండి.

.అశ్వాపురం,ప్రభాత వార్త, ఆగస్టు 25;

అశ్వాపురం మండల కేంద్రంలో తొలగించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి పునఃప్రతిష్ఠించేందుకు సహకరించాలని,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అనుమతి ఇప్పించాలని కోరుతూ సోమవారం అశ్వాపురం మండల పర్యటనకు విచ్చేసిన నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్ గౌరవ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు అంబేద్కర్ నిర్వహణ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకుని అన్ని పార్టీల సహకారంతో



ఏప్రిల్ 14న విగ్రహ ఆవిష్కరణ చేయడం జరిగిందని,అయితే విగ్రహం ఏర్పాటు చేసిన నెల రోజుల వ్యవధిలోనే రోడ్లు,భవనాల శాఖ అధికారులు అర్ధరాత్రి జేసీబీ సహాయంతో విగ్రహాన్ని తొలగించి,కార్యాలయానికి తరలించారని తెలిపారు.విగ్రహాన్ని తిరిగి అదే స్థానంలో ఏర్పాటు చేయాలని కోరుతూ మండలంలోని ఎస్సీ /ఎస్టీ /బీసీ /మైనారిటీ సంఘాల నాయకులు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ విషయంపై పలుమార్లు మంత్రులు,జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు,స్థానిక ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు.అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి అదే స్థానంలో ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు అనుమతి కల్పించి,సమస్యను పరిష్కరించాలని వారిని కోరారు.సానుకూలంగా స్పందించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇప్పిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహ పునఃప్రతిష్ఠకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ నిర్వాహణ కమిటీ సభ్యులు గద్దల నాగేశ్వరరావు,ఇనపల్లి కృష్ణ, చించు రాంమూర్తి,కాలవ శాంసన్,అలవాల రమేష్,గద్దల రామకృష్ణ,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ఎదురుదాడి అసమంజసం.

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 25:

పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు విసిరిన సవాల్ ను స్వీకరించలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎదురుదాడి చేయటం విడ్డూరమని,అసమంజసం అని బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ అన్నారు.ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్న ఆస్తుల వివరాలను, ప్రస్తుతం ఆస్తుల వివరాలను ప్రజలకు తెలియజేసి,ఆ తర్వాత ప్రతిపక్ష నాయకులపై మాట్లాడాలన్నారు.ఆరోపణలు నిరూపిస్తే పినపాక నియోజకవర్గ ప్రజలకు తన ఆస్తులు పంచుతానన్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై ఆరోపణలు చేయడం కాదని,ముందుగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆస్తుల వివరాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యేకు సంబంధించిన ఆస్తులు, ఆదాయ వివరాలు, ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్న వివరాలను ప్రజలకు తెలియజేసి,ఆ తర్వాత ప్రతిపక్ష నాయకులపై మాట్లాడాలని సూచించారు.రేగా కాంతారావు హయాంలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నాయకులు,అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా ఇప్పటి వరకు ఏ ఒక్క ఆరోపణను నిరూపించలేక పోయారని,ఆధారాలు ఉంటే బయటపెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో ప్రజలను తప్పుదోవ పట్టించే ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.ప్రజల సమస్యలు,ఉద్యోగాలు, రహదారులు,సాగునీరు, అభివృద్ధి పనులపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉందన్నారు.అవన్నీ అమలు చేయలేక వ్యక్తిగత విమర్శలతో ప్రజా



సమస్యలను పక్కదారి పట్టించచేలేరని స్పష్టం చేశారు.ఆస్తులు పంచుతానని సవాల్ చేసిన అంశానికి సమాధానం చెప్పకుండా రేగా కాంతారావుపై ఆరోపణలు చేయడం ఎందుకని,దమ్ముంటే ఆస్తుల వివరాలు ప్రజల ముందు పెట్టాలని ఆరోపణలు నిజమైతే ఆధారాలతో నిరూపించాలని గద్దల రామకృష్ణ అధికార పార్టీ నేతలకు సవాల్ విసిరారు.

# కుమ్మరిగూడెంలో వన మహోత్సవ కార్యక్రమం.



ʻఅశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 25:

అశ్వాపురం మండలంలో కుమ్మరిగూడెం బీట్ పరిధిలో వన మహోత్సవం కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులతో కలిసి భారీ స్థాయిలో అటవీశాఖ అధికారులు మొక్కలు నాటారు. ఈ నేపథ్యంలో రేంజ్ ఆఫీసర్ ఉపేందర్ మాట్లాడుతూ ఈరోజు మనం జరుపుకుంటున్న తెలంగాణ వనమహోత్సవం ఒక సాధారణ కార్యక్రమం కాదని,ఇది మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని ప్రకృతి, ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించాలనే గొప్ప సంకల్పానికి ప్రతీక అన్నారు.పచ్చని చెట్లు మనకు ఆక్సిజన్,నీడను ఇస్తుందని,వర్షాలను ఆకర్షించడంలో,భూగర్భ జలాలను కాపాడడంలో, నేల కోతను అరికట్టడంలో చెట్లు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని,పక్షులకు, జంతువులకు చెట్లు ఆవాసాలుగా నిలుస్తాయని అందుకే చెట్లు ఉంటేనే జీవితం,అడవి ఉంటేనే భవిష్యత్తు అని ప్రజలు గుర్తించాలన్నారు.తెలంగాణలో పచ్చదనాన్ని పెంచేందుకు వనమహోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నామని,మొక్క నాటడం మాత్రమే మన బాధ్యత కాదని,నాటిన ప్రతి మొక్కను సంరక్షించి,అది పెద్ద చెట్టుగా మారే వరకు కాపాడటం మన అసలైన బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ లక్ష్మయ్య,బీట్ ఆఫీసర్ అరుణ, రేంజ్ సిబ్బంది,సర్పంచ్ కలివేటి సరిత,ఉప సర్పంచ్. లక్ష్మణ్,ఫీల్డ్ అసిస్టెంట్. నరసింహా రావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉనికిని కాపాడుకోవడానికే ప్రభుత్వంపై ఆరోపణలు



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 25:

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మంత్రులు, కాంగ్రెస్ ప్రభుత్వంపై అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని మణుగూరు మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్త కంఠంతో తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళవారం మణుగూరులోని డీవీ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలకు 25 రోజుల పాటు దూరంగా ఉండి, ఇప్పుడు విమర్శలు చేయడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశాలతోనే రాజకీయంగా ఎదిగిన రేగా కాంతారావు క్యాష్ పిటిషన్ కొట్టివేసినంత మాత్రాన నీతిమంతుడినని చెప్పుకోవడం సమంజసం కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. దళిత బంధు, రుణాలు ఇప్పించి కమీషన్లు వసూలు చేసింది ఎవరని నిలదీశారు.ట్రస్టులు, దేవాలయాలను అడ్డుపెట్టుకుని భూ ఆక్రమణలు చేసి, ఆ భూములకు రైతుబంధు ప్రయోజనాలు పొందింది ఎవరో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లోనూ పాయం వెంకటేశ్వర్లు గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు, రేగా కాంతారావు తన వ్యాఖ్యలను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి, ఆవుల ఆవుల సర్వేశ్వరరావు, సామ శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి, గణేష్ రెడ్డి, శివ సైదులు, మాధవరావు, పాల్వంచ రాములు , పూనెం రమేష్, గాండ్ల సురేష్, సౌజన్య పాల్గొన్నా




# మంచమెక్కిన చింతకుంట. వైరల్ ఫీవర్‌తో వణుకుతున్న గ్రామస్తులు

.అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 25:



మల్లెలమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని చింతకుంట వలస ఆదివాసీ గ్రామంలో వైరల్ ఫీవర్ తో గత కొన్ని రోజులుగా గ్రామంలో పలువురు జ్వరాల బారిన పడుతూ మంచానికే పరిమితమవుతున్న పరిస్థితి నెలకొంది.పేదరికంలో జీవిస్తున్న ఆదివాసీ కుటుంబాలకు వైద్యం కోసం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంటింటా జ్వరపీడితులు కనిపిస్తుండటంతో గ్రామంలో ఆందోళన నెలకొంది. చిన్నారులు, వృద్ధులు సైతం జ్వరాలతో బాధ పడుతున్నారని,జ్వరం వస్తే ఆసుపత్రికి వెళ్లలేక,వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్నామని, వైరల్ ఫీవర్ వ్యాప్తికి కారణాలను గుర్తించి, చింతకుంటలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఇంటింటా వైద్య పరీక్షలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి చింతకుంట గ్రామాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించి, జ్వరం తగ్గే వరకు కాదు, జ్వరమే రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నాటే ప్రతి మొక్క భావితరాలకు బంగారు బాట



ఆశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 25:

మనం నాటే ప్రతి మొక్క భావితరాలకు బంగారు బాటని,భవిష్యత్ తరాలకు ప్రాణవాయువును అందించడమని,మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించడం కూడా మన బాధ్యత అని మొండికుంట సర్పంచ్ మద్రి సంధ్యమల్లారెడ్డి అన్నారు. మొండికుంట, బిజీ కొత్తూరు గ్రామాల్లో సర్పంచ్ మద్రి సంధ్య ఆధ్వర్యంలోవన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మొండికుంట గ్రామంలోని డంపింగ్ షెడ్డు ఆవరణలో బిజీ కొత్తూరు గ్రామంలోని స్మశాన వాటికలో గ్రామ మహిళలతో కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. సర్పంచ్ మద్రి సంధ్య మాట్లాడుతూ మొక్క నాటడం అంటే ఒక మొక్కను పెంచడం,భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమేని అన్నారు. .చెట్లు ఉంటేనే చల్లని నీడ,చెట్లు ఉంటేనే స్వచ్ఛమైన గాలి చెట్లు ఉంటేనే ఆరోగ్యకరమైన భవిష్యత్ అని పేర్కొంటూ గ్రామస్తులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివారెడ్డి,పాలకవర్గ సభ్యులు తోట చైతన్య, కొల్లు మంగమ్మ,అంగన్వాడీ టీచర్లు,మాజీ సర్పంచ్ మద్రి మల్లారెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ బిజీ కొత్తూరు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

# ఘనంగా వన మహోత్సవం

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 25:

అశ్వాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ సదర్ లాల్ ఆధ్వర్యంలో వన మహోత్సవం ా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, గ్రామంలో పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా విస్తృతంగా మొక్కలు నాటారు. డంపింగ్ యార్డ్‌లో, అంగన్‌వాడీ ప్రాంగణంలో,పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు.నాటిన మొక్కలను సంరక్షిస్తూ, క్రమం తప్పకుండా నీరు అందించి వాటి పెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని,పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ముత్యాలరావు,ఉప సర్పంచ్ తుళ్ళూరు ప్రకాశరావు,పంచాయతీ కార్యదర్శి యాకూబ్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి 77 ఫారం ఫండ్ లు, 24 వివో బిల్డింగులు, 141 ఇంకుడు గుంతలు మంజూరు

**కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** కామేపల్లి మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు 77 ఫారం ఫండ్ లు, 24 వివో బిల్డింగులు, 141 ఇంటింటా ఇంకుడు గుంతలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంపీడీవో ధరావత్ సోంలాల్ శనివారం తెలిపారు. 113 సోఫిట్లు, 60 కమ్యూనిటీ సోఫిట్ లు మంజూరైనట్టు తెలిపారు. ఆయా పనులను సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు త్వరితగతిన చేపట్టి పనులను వేగవంతంగా నిర్వహించి సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ విషయంలో ఎంత మాత్రమూ నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణం తప్పనిసరి అ న్నారు. మురికి కాలువలు చివర నీళ్లు నిలిచి ఉన్న దగ్గర సోఫిట్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వివిఎస్ శాస్త్రి, పి ఆర్ ఏ ఈ కేశవరావు, ఏవో బి. తారా దేవి, ఏపీవో అద్దం కి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐఎఫ్‌టీయూ జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

**ఇల్లెందు అర్బన్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న కొత్తగూడెంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా సదస్సు, ప్రదర్శనను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మంగళవారం ఇల్లెందు, మాణిక్యం బొజ్జాయిగూడెం, సుదిమళ్ల, ఇందిరానగర్, తిలక్‌నగర్, రొంపేడు గ్రామాల్లో ఆశ, అంగన్వాడీ, బీవోసీ, హమాలీ, గ్రామపంచాయతీ, మున్సిపల్, మధ్యాహ్న భోజన కార్మికుల వద్ద కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొక్కు సారంగపాణి, సహాయ కార్యదర్శి ఎం.డి. రాసుద్దిన్, జిల్లా ఉపాధ్యక్షులు




డి.ప్రసాద్, తోడేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు రూ.26 వేల వేతనం చెల్లించడంతో పాటు ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు తదితర స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను మరింత మెరుగుపరచాలని కోరారు. సెప్టెంబర్ 1న కొత్తగూడెంలో జరిగే జిల్లా సదస్సుకు ఐఎఫ్‌టీయూ జాతీయ ఉపాధ్యక్షుడు సాదినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, రైతు స్వరాజ్య వేదిక నాయకుడు కన్నెగంటి రవి హాజరై ప్రసంగించనున్నట్లు తెలిపారు. అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షుడు రావూరి ఉపేందర్‌రావు, కార్యదర్శి డి.మోహన్‌రావు, నాయకులు తొగర సామేల్, పల్లి సుధాకర్, భూక్య తిరుపతి, ఎలక రాధాకృష్ణ, వెంకన్న, కాంపాటి కిరణ్, గబ్బి, రాజు, ధనసరి వంశీ, పిల్లి ఝాన్సీ, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందుకు రైల్వే లైన్ పునరుద్ధరించాల్సిందే: ముద్రగడ

**ఇల్లందు అర్బన్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

ఇల్లందుకు రైల్వే లైన్‌ను వెంటనే పునరుద్ధరించాలని టీడీపీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ డిమాండ్ చేశారు. రైల్వే లైన్ పునరుద్ధరణ కోసం దీక్ష చేస్తున్న కంచర్ల శ్రీనివాస్‌కు టీడీపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ, విజయలక్ష్మీనగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు మాట్లాడుతూ బొగ్గుకు పుట్టినిల్లుగా పేరొందిన ఇల్లందుకు రైల్వేకు ఎంతో చారిత్రక అనుబంధం ఉందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే ఇక్కడ రైలు రాకపోకలు సాగేవని, ప్రస్తుతం నిలిచిపోయిన రైల్వే లైన్‌ను పునరుద్ధరించాల్సిన అవసరం



ఉందన్నారు. టీడీపీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న సమయంలో ఇల్లందు రైల్వే స్టేషన్‌ను మూసివేయాలనే ప్రతిపాదనను అప్పటి టీడీపీ ఎంపీ సముద్రాల వేణుగోపాల చారి కేంద్ర ప్రభుత్వ స్థాయిలో అడ్డుకున్నారని తెలిపారు. అనంతరం 2004లో టీడీపీ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయిన తర్వాత రైలు సర్వీసులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఇల్లందు రైల్వే లైన్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల సమస్యను ముందుకు తీసుకెళ్లేందుకు దీక్ష చేపట్టిన కంచర్ల శ్రీనివాస్‌కు టీడీపీ తరఫున అభినందనలు తెలిపారు. ఇల్లందు పరిరక్షణ కోసం చేపట్టే ప్రజా ఉద్యమాలకు టీడీపీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రైల్వే లైన్ సాధన కోసం పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గౌరిశెట్టి పురుషోత్తం, శ్యామ్ తీవరి, కారు నర్సన్న, మైపా బాలరాజు, వేమూరు సాల్మన్ రాజ్, కంది రవి, దగ్గు లింగయ్య, కోపల్లి రవి, గోగ్గల రాజేష్, అప్పుల రాకేష్, రాజు, రహీమ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదు.

**గుండాల ఆగస్టు 25 ప్రభాతవార్త :**

మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురుంచి అడ్డగోలుగా మాట్లాడటం సరికాదని, ఇలా నోరు జారితే సహించేది లేదని మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పొంబోయిన ముత్తయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్.కె . ఖదీర్లు అన్నారు. రేగా కాంతారావు నీ గతం మొత్తం మాకు తెలుసు మా మీద గాని మా నాయకుల మీద గాని కాంగ్రెస్ ప్రభుత్వం పై గాని బురద చల్లాలని చూస్తే ఊరుకునేది లేదు నీ వ్యక్తిగత కేసు అది దానికి మా పార్టీ కి ఎలాంటి సంబంధం లేదు పనిగట్టుకుని మాపై బురద చల్లాలని చూస్తున్నావ్ నీ తప్పుడు పనులకు మమల్ని బద్నామ్ చేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు ఒక్కోటి అమలు చేస్తూ ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటున్న ప్రభుత్వం అని అలాంటి ప్రభుత్వం నడిపిస్తున్న రేవంతన్న గురుంచి నోటికొచ్చినట్టుగా మాట్లాడితే ఊరుకునేది లేదని, మీరు నిజంగా తప్పు చేయకపోతే ఇన్ని రోజులు అండర్ గ్రౌండ్లో ఉండాల్సిన అవసరం ఎం ఒచ్చింది అని ప్రశ్నించారు. కేసు పెట్టినది ఒక మహిళ నిజంగా మీరు ఏ తప్పు చేయకపోతే బహిరంగంగా బైటకు వచ్చి ప్రజల ముందు నీ నిజాయితీ ని నీరూపించుకునే వాడివి కదా.కోర్టులో సాక్ష్యాలు లేకుంటే కేసు చెల్లదని ఇన్ని రోజులు దాక్కుని సాక్షాల్ని నిర్వీర్యం చేసే పనిలో ఉండి ఈ రోజు



నేను నిజాయితీ పరుడ్ని అని తొడలు కొడుతున్నావ్ మా ముఖ్యమంత్రి రేవంతన్న ని అనే అంతటి వాడివా నువ్వు ఒకప్పుడు నువ్వు కూడా కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్షతోనే ఎమ్మెల్యే గా గెలిచావ్ అనే విషయాన్నీ గుర్తుపెట్టుకుని మాట్లాడండి అని అన్నారు. మహిళా నాయకులు మాట్లాడుతూ ఒక అమాయకపు ఆడపిల్ల ఒక పోలీస్ స్టేషన్ కి ఒచ్చి తనకు ఇలాంటి ఒక వ్యక్తి వళ్ళ అన్యాయం జరిగింది అని చెప్తేనే కదా మీపై కేసు వేసింది అలాంటిది ఆ అమ్మాయి గురుంచి మీరు ఇలా సంస్కారహీనంగా మాట్లాడటం సబబు కాదని హెచ్చరించారు. ౹ ఆ అమ్మాయి గురుంచి ఆ అమ్మాయి పెట్టిన కేసు గురుంచి నిష్పాక్షపాతంగా, ఎలాంటి బెదిరింపులకు తలొగ్గ కుండా అధికారులు సమగ్ర విచారణ జరపాలని కోరారు.

. అలాగే మా నాయకుడు పాయం వెంకటేశ్వర్లు నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతూ నియోజకవర్గ ప్రజల కోసం అనేక నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న నిజమైన ప్రజా నాయకుడు అని అలాంటి వ్యక్తి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు అలాగే ఒక గౌరవ ప్రధమైన హోదాలో ఉండి ప్రజల్లో విద్వేషాలు పెంచే విధంగా మాట్లాడటం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఒక్కసారి ప్రజలు కూడా ఆలోచించాలి సంస్కార హీనుడు కావాలో, ప్రతీ ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే నాయకుడు కావాలో ప్రజల్లో విద్వేషాలు పెట్టె నాయకుడు కావాలో, ప్రజల్లో ప్రేమ ఆప్యాతాలు పెంచే నాయకుడు కావాలో ప్రజలే సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈ రోజు బహిరంగ చర్చకు రమంటున్నారు మరీ ఇన్ని రోజులు అండర్ గ్రౌండ్ లో ఎందుకు ఉన్నారు. ఏ తప్పు చేయలేదు అని మీపై మీకు నమ్మకం ఉన్నపుడు ఇన్ని రోజులు ప్రజల్లోనే ఉండి నీరూపించుకోవచ్చుగా లేరు అంటే దాని అర్ధం మీ మనసాక్షికే వదిలేస్తున్న భవిష్యత్ లో వచ్చే ఎన్నికల్లో ఇలాంటి నీచులకు ప్రజలే బుద్ధి చెపుతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతీ ఒక్కరూ కూడా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల గురుంచి, సంక్షేమ ఫలాల గురించి ప్రజలకు తెలియజేయాలనీ అర్హులైన ప్రజలకు ప్రతీ పథకం అందేలా చూసే బాధ్యత తీసుకోవాలని గుండాల మండల అధ్యక్షులు ఊకె బుచ్చయ్య తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ౕ కల్తి కృష్ణవేణి, ఈసం సంజీవరావు, గుర్రం పుష్పరాజ్, చాట్ల పద్మ ,అబ్దుల్ నభి, వాంకుడోత్ బికోజి , ఈసం రాజ బాబు, భూక్యా శ్రీను, కాసీం, వాజీద్ పాషా, బోద వెంకన్న, ఉప సర్పంచ్ వట్టం కృష్ణారావు, వంకుడోత్ రమేష్,పూనెం సావిత్రి, తిర్రి సుగుణ, ఇస్రార్, బొంగు చంద్రశేఖర్, సనప రాంబాబు, నూనావత్ రవి, పాయం గణేష్, సూర్నబాక కిషన్, వజ్జ ప్రభాకర్, ఇస్లావత్ మోహన్, బానోతు నరేందర్, బానోత్ నరేష్, గడ్డం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వన మహోత్సవం



**టేకులపల్లి ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం బోడు గ్రామంలో బీట్ పరిధిలోని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ అడిషనల్ పిడి రవికుమార్, ఎంపీడీవో శ్రీదేవి, ఏపీవో శ్రీనివాస్, ఎక్సైజ్ బోడు సర్పంచ్ స్వరూప, బోడు సెక్రెటరీ లక్ష్మణ్, టి ఏ ఈశ్వరి, ఫారెస్ట్ అధికారులు ఎం, హథిరాం, బి రవి, టి లక్ష్మణ్, జే అనిత, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐ, ఎస్ఐ, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి ప్యాసింజర్ పునరుద్ధరణకు బీసీ సంఘం మద్దతు



**ఇల్లందు అర్బన్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

ఇల్లెందుకు సింగరేణి ప్యాసింజర్‌ను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కంచర్ల శ్రీను చేపట్టిన రిలే నిరాహార దీక్షకు బీసీ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఇల్లెందులో సుమారు 130 ఏళ్ల క్రితమే సింగరేణి బొగ్గు గనుల కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని, బొగ్గు రవాణా కోసం అప్పట్లోనే రైల్వే సౌకర్యం కల్పించారని బీసీ సంఘం నాయకులు తెలిపారు. అయితే సుమారు 30 ఏళ్ల క్రితం సింగరేణి ప్యాసింజర్‌ను రద్దు చేయడంతో ఇల్లెందు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి సింగరేణి ప్యాసింజర్‌ను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కంచర్ల శ్రీను ఈ నెల 22 నుంచి 25 వరకు రిలే నిరాహార దీక్ష చేపట్టడం అభినందనీయమని, ఆయన పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని జై భారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వెలిమిశెట్టి వీరన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకుడు బంటు ఐలయ్య, ఇల్లెందు పట్టణ నాయకులు సింగ్ నాగేశ్వరరావు, స్కీం టైలర్, ఎండి అమీర్ పాషా, వాడపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 27న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

**.ఏన్కూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక (టీజీఈ జేఏసీ)రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద మహాధర్నా ను విజయవంతం చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రాచార్యుల సంఘం జిల్లా అధ్యక్షులు..ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం కోరారు. .ఏన్కూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అ ధ్యాపకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ జూనియ ర్ కళాశాల ప్రిన్సిపాల్ మీట కోటి సింహాచలం మాట్లాడుతూ..ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం..టీజీఈ జేఏసీ రాష్ట్ర కార్యవర్గం తలపెట్టి న మహాధర్నాకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చా రు.ఉద్యోగుల సమస్యలు.. వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు.మహాధర్నా కార్యక్రమానికి ఏన్కూరు ప్రాంతం నుంచి ఉద్యోగులు పెద్ద సంఖ్య లో తరలివచ్చేలా సన్నాహా లు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో గుగులోతు సుందరం,గూడపాటి కృష్ణ ప్రసాద్,పులిపాక వెంకట రామారావు,లావుడియా బాబూలాల్,ఇనుపనూరి వెంకటేశ్వరరా వు,కాలసాని విజయలక్ష్మి, రాజబోయిన లక్ష్మీ నరసింహా రావు, బంగారు రమాదేవి, తప్పెట కిషోర్ బాబు,భూక్య రా జన్న,చావా సాంబశివరావు,కష్టాల నవీన్ కుమార్,మచ్చా కవిత,తాటికొండ నందకిషోర్,ముగ్ధం లావణ్య,తదితరు లు పాల్గొన్నారు.

## రాజేంద్రప్రసాద్‌కు ఘన సన్మానం



**దమ్మపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:**

"ప్రజలకు న్యాయం అందుబాటులో ఉండాలి... న్యాయస్థానం ప్రజల చెంతకు రావాలి"అనే సంకల్పంతో దమ్మపేటలో న్యాయస్థానం ఏర్పాటుకు అవిశ్రాంతంగా కృషి చేసినసత్తుపల్లి సీనియర్ న్యాయవాది, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మందడపు రాజేంద్రప్రసాద్‌ని దమ్మపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. దమ్మపేట ప్రాంత ప్రజలు తమ న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం వెళ్లాల్సి రావడం, అశ్వారావుపేట నుంచి కొత్తగూడెం వరకు సుమారు 100 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి రావడం వల్ల ముఖ్యంగా పేదలు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ పరిస్థితిని గుర్తించినమందడపు రాజేంద్రప్రసాద్ కోర్టు ఏర్పాటుకు చేసిన ఈ ప్రయత్నంలో ఆయన ఎన్నోకష్టాలు, అవరోధాలు, అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ ఎక్కడా వెనుకడుగువేయలేదు. ప్రజల ప్రయోజనమే లక్ష్యంగా, తన ప్రాంత ప్రజలకు న్యాయాన్ని మరింతచేరువ చేయాలనే తపనతో నిరంతరం కృషి చేశారు. ఈ విశిష్టమైన సేవలను గుర్తిస్తూ దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీమోహనఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు మందడపు రాజేంద్రప్రసాద్‌నిఘనంగా సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ డాక్టర్ బి భవాని, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ లక్కినేని నరేంద్రబాబు, వైస్ ప్రెసిడెంట్ శ్యాం సుధాకర్, సత్తుపల్లి సీనియర్ న్యాయవాది, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆడమ్స్, న్యాయవాదులు తుమ్మ రాంబాబు, దారా మాధవరావు, కాలంసంధ్యారాణి, సంజయ్, భవాని కృష్ణ యాదవ్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గణిత సామర్థ్యాలను పెంపొందించాలి

**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:**



విద్యార్థులలో గణిత సామర్థ్యాలను పెంపొందించాలని అశ్వారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత అన్నారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత విషయాంశ కాంప్లెక్స్ సమావేశమును ఆమె ప్రారంభించారు. భాషా సామర్థ్యాలతో పాటు గణితంలో సామర్థ్యాలను పెంపొందించేలా గణిత ఉపాధ్యాయులు కృషి చేయాలని, వివిధంగా బోధిస్తే వెనుక బడిన విద్యార్థులు గణితంలో రాణించగలుతారని చర్చించేందుకు ఈ కాంప్లెక్సు సమావేశాలు దోహద పడతాయని, పర్ఫార్మెన్స్ ఇండికేటర్ లో సామర్థ్యాల సాధన పెంపుదలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో గణిత బోధనాంశాలపై విపులంగా చర్చించారు. రిసోర్సు పర్సన్లుగా సి.హెచ్ నర్సింహారావు, జ్యోతి వ్యవహరించగా, కోర్సు డైరెక్టర్ గా కొండలరావు వ్యవహరించారు. ఈ సమావేశంలో దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**దమ్మపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:**

మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఎంఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈఓ జగపతిరావు అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభమైన ఈ మూడు మాసాల కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని కానీ విద్యార్థుల మెనూ చార్జీలు మాత్రం పెరగలేదని ఫలితంగా వంట కార్మికులు పాఠశాల మెనూ ప్రకారం వంట నిర్వహణ కష్టతరం అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం మధ్యాహ్నం భోజన కార్మికులకు రూ.10వేల వేతనం పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదని అన్నారు. ప్రభుత్వమే వంట గ్యాస్ గ్రుడ్లు సరఫరా చేయాలని గుర్తింపు కార్డులు యూనిఫామ్ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, సత్యవతి, శ్రీదేవి, పార్వతి, జయలక్ష్మి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సారంపల్లి మల్లారెడ్డికి నివాళులర్పించిన పుల్లయ్య



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:**

సీనియర్ నేత,రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి భౌతిక కాయానికి ఆయిల్ ఫాం రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కొక్కెరపాటి పుల్లయ్య నివాళులు అర్పించారు. మల్లారెడ్డి హృదయ సంబంధ వ్యాధితో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందగా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జిల్లా నాయకత్వం తో పాటు పుల్లయ్య మల్లారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లారెడ్డి ఆశయాల సాధనకు శక్తి వంచన లేకుండా కృషి చేసారని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో మల్లారెడ్డికి గొప్ప అనుబంధముందన్నారు. ఈ ప్రాంతం పామాయిల్ రైతుల సమస్యలు, సీతారామ ప్రాజెక్టు, జిల్లాలో ఉన్న నదులు, వాగులు, వ్యవసాయ రంగం పై సంపూర్ణ అవగాహన ఉందన్నారు. తన జీవితాంతం పార్టీ విస్తరణ, రైతు సంక్షేమం,విప్లవ భావజాల అభివృద్ధికి కృషి చేసిన ఆదర్శ కమ్యూనిస్టన్నారు. మల్లారెడ్డి ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## సమస్యలు పెండింగ్‌లో ఉంచొద్దు



**దమ్మపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:**

సానుకూలంగా పరిష్కారం అయ్యే సమస్యలు పెండింగ్ లో ఉంచొద్దు అని అధికారులను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశించారు. మండలంలోనిగండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రతిరోజు నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఐదుమండలాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కారం అయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల (అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి) నుంచి విచ్చేసిన ప్రజలతో నేరుగా మాట్లాడి, సమస్యలపై అర్జీలను స్వీకరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూసి, ప్రజల సమస్యలను నిర్ణీత సమయావధిలో వేగంగా పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువచ్చేలా ప్రజాపాలన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతికి ప్రాధాన్యతనిస్తూ సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కార చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం కొనసాగుతుందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్పష్టం చేశారు.

## సీతారామ ప్రాజెక్ట్ కాలువ నిర్వాసితులకు న్యాయం చేయాలి

**దమ్మపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**

దమ్మపేట మండలం జగ్గారం సీతారామ ప్రాజెక్ట్ కాలువతో భూమిని నష్టపోయే 125మంది నిర్వాసితుల సమస్యలపై కలెక్టరేట్ లో జాతీయ నేషనల్ షెడ్యూల్ ట్రైబ్‌కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ని జిల్లా కలెక్టరేట్‌లో సీతారామప్రాజెక్టు నిర్వాసితుల నాయకుడు కారం శ్రీరాములు కలిసారు. ఈ సందర్భంగా కారం మాట్లాడుతూ గతంలో కమిషన్ లో ఫిర్యాదు చేసిన కేసు నేటి వరకు పెండింగ్‌లోనే ఉన్నది. గిరిజన నిర్వాసితులకు న్యాయం చేయాలని వారికి ఇస్తానన్న ప్యాకేజ్ రూ.8లక్షల ను రద్దుచేయాలని తిరిగి కొత్త నోటిఫికేషన్ ఇచ్చి ఈరోజు ఉన్న రేట్ల ప్రకారం నష్టపోయిన నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించాలని వారిని కోరారు. ఈ మేరకు సంబంధించిన పత్రాలు వారికిసమర్పించారు. ఈ సమావేశంలో నిర్వాసితులు కురసం చిన్నరాజు, కల్లూరి రాజేష్, వంకా ముత్యాలరావు, బాలకృష్ణ, కారం నాగరాజు తదితరులు ఉన్నారు.




## ప్రభాతవార్త కథనానికి ఎమ్మెల్యే స్పందన



**దమ్మపేట రూరల్ ఆగస్టు 25 ప్రభాతవార్త**

:దమ్మపేట మండలం మల్లారం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల దుస్థితిని వివరిస్తూ "పెంట కుప్పల మధ్య విద్యార్థుల చదువులు"అనే శీర్షికన ప్రభాతవార్త ప్రచురించిన కథనానికి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యుడు జారె ఆదినారాయణ స్పందించారు.మంగళవారం ఉదయం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నేరుగా మల్లారం ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు.పాఠశాల చుట్టూ ఉన్న చెత్తాచెదారం, పెంట కుప్పలు, పారిశుధ్య లోపం కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఉపాధ్యాయులు, స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రభాతవర్త కథనం ద్వారా పాఠశాల పరిస్థితి తన దృష్టికి వచ్చిందని, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.పాఠశాల పరిసరాలన శుభ్రం ,మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఎమ్మెల్యే సత్వర స్పందనపై ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కథనానికి స్పందించి పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యతో మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

**దమ్మపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:**



గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతుల కల్పనే తన లక్ష్యమని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మల్లారం గ్రామంలో "నేను సైతం చేయూత కార్యక్రమంలో భాగంగా విద్యా యాత్ర మన ఎమ్మెల్యే మన బడి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మల్లారం గ్రామంలోని ఎంపిపిఎస్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల విద్యా విధానాన్ని, అభ్యసన నైపుణ్యాలను, విద్యా నాణ్యతను నిశితంగా పరిశీలించారు. అనంతరం విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి ఉపాధ్యాయులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఆయన, విద్యార్థుల భద్రత దృష్ట్యా తక్షణమే ప్రహరీ గోడ నిర్మాణాన్ని శాంక్షన్ చేయడంతో పాటు పాఠశాల భవన అత్యవసర మరమ్మతుల రిపేర్ వర్క్స్ కోసం ప్రత్యేక గ్రాంట్ కేటాయించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ పగడాల రమాదేవి రాంబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు..

**.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి..**

**సత్తుపల్లి ఆగస్టు 25 ప్రభాతవా ర్త**



తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తున్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల సమస్యపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు సారథ్యంలో చేపట్టిన రెండు రోజుల నిరసన దీక్షకు సత్తుపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ తరపునకాలేజీయాజమాన్యాల తరఫున విద్యార్థినీ విద్యార్థుల తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వర రావు తెలిపారు. ఫీజు రీయింబర్స్ మెంట్ అనేది కేవలం కళాశాల యాజమాన్యాలకు చెల్లించాల్సిన బకాయి కాదు. ఇది పేద, మధ్యతరగతికుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థుల విద్యా హక్కు, భవిష్యత్తు, ఉద్యోగ అవకాశాలతో ముడిపడి ఉన్న అత్యంత కీలకమైన అంశంఅనిఅన్నారు. తెలంగాణలోఫీజురీయింబర్స్ మెంట్ బకాయిల కారణంగా అనేక ప్రైవేట్ కళాశాలలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఖమ్మం ప్రాంతంలో కూడా ఈ సమస్యపై విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలల యాజమాన్యాలు గత కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. 2025లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి సుమారు రూ.300 కోట్ల ఫీజు బకాయిలు రావాల్సి ఉందని కళాశాలల యాజమాన్యాలు వెల్లడించిన విషయాలు తెలిపారు .విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు చేపట్టిన ఈ రెండు రోజుల నిరసన దీక్షకు మా సంపూర్ణ మద్దతుఉంటుందని, సత్తుపల్లి నియోజకవర్గంలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలలయాజమాన్యాలు ఎదుర్కొంటున్న ఫీజు రీయింబర్స్ మెంట్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల అని నంబూరు రామలింగేశ్వరరావు డిమాండ్ చేశారు.

# ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీగా నిమ్మటూరి...

**.. జిల్లా సమితి లోకి ఐదుగురికి స్థానం....**

**సత్తుపల్లి ఆగస్టు 25 ప్రభాతవా ర్త**



ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) ఖమ్మం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీగా సత్తుపల్లి పట్టణానికి చెందిన నిమ్మటూరి రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 23, 24 వ తేదీలలో సత్తుపల్లి పట్టణంలోని లక్ష్మీ ప్రసన్న గార్డెన్స్ లో రెండు రోజుల పాటు జరిగిన ఏఐటియుసి జిల్లా 17వ మహాసభలలో ఈ ఎన్నిక జరిగినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూసత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సంఘటిత, అసంఘటిత రంగా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులకు సేవలందిస్తున్నందుకుగాను సత్తుపల్లినియోజకవర్గానికి, జిల్లా కమిటీలో జిల్లా సమితి సభ్యులుగా గడ్డం నరసింహారావు, బుగ్గ సుధాకర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నుండి సుధాకర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నుండి కంచి శ్రీనివాసరావుకు నూతన కమిటీలో అవకాశం కల్పించినందుకుకృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన సంఘం రాష్ట్ర, జిల్లా బాధ్యులకు, సీపీఐ జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. రామకృష్ణ ఎంపిక పట్ల కార్మిక సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కాగా విద్యార్థి దశ నుండే పోరాట పటిమను అలవర్చుకున్న రామకృష్ణ.. విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలలో పలు పదవులను నిర్వహిస్తూ.. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అడుగుజాడల్లో నడుస్తూ.. తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా, తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ అండ్ అదర్కన్స్ట్రక్షన్స్యూనియన్ జిల్లా అధ్యక్షులుగా కార్మిక వర్గానికి సేవలందిస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం తగదు.

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 25:**



పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మణుగూరులో నిర్వహించిన ర్యాలీ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. మంగళవారం మండల పార్టీ కార్యాలయం ఒరుగంటి వీరయ్య భవన్ నందు విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఒరుగంటి రమేష్ బాబు మాట్లాడుతూ తనపై వచ్చిన తీవ్రమైన ఆరోపణలకు సమాధానం చెప్పాల్సిన వ్యక్తి, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులపై, రాష్ట్ర మంత్రులపై నిరాధారమైన ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఈ విషయంలో ప్రజలందరికీ నిజానిజాలు తెలుసనీ చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రజా సమస్యలను విస్మరించి, నేడు రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుంటే వాటిని జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారాలు చేయడం మాజీ ఎమ్మెల్యేకు తగదంటూ, ముఖ్యంగా మహిళల గౌరవం, భద్రతకు సంబంధించిన అంశాల్లో రాజకీయ రంగు పులిమి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదన్నారు. రేగా కాంతారావు వెంటనే కాంగ్రెస్ నాయకులపైనా మంత్రులపై చేసిన నిరాధార, అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు లేకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ పార్టీ తరఫున తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరించారు. స్థాయిని మించి మంత్రులను, ముఖ్యమంత్రిని ఉద్దేశించి అవాకులు చవాకులు పేల్చితే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని, రాజకీయ విమర్శలు చేయడం వేరని, వ్యక్తిగత ఆరోపణల కేసును రాజకీయ కుట్రగా చిత్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించడం వేరన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, వూసా అనిల్, వేములపల్లి రమేష్, సర్పంచ్లు మచ్చా నరసింహారావు, కలివేటి సరిత, ఎట్టి నరేష్, కుంజా జాను, సప్కా పిచ్చయ్య, పోడియం పవన్, ఉపసర్పంచ్లు కోండ్రు విజయలక్ష్మి, హర్షా నాయక్, మాజీ ఎంపీటీసీ బేతం రామకృష్ణ, మాజీ సర్పంచ్లు బట్ట సత్యనారాయణ, కాకా రాములు, సోడే వెంకటేశ్వర్లు, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, తూము రాఘవులు, ఆవుల రవి, బచ్చు వెంకటరమణ, సామకూర వెంకన్న, కోండ్రు రామచంద్రయ్య, మానాది వెంకన్న, తెల్లం నాగరాజు, ఇర్పా లక్ష్మణ్, పిట్టా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్.



**సత్తుపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొమ్మేపల్లి సమీపంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 8 ఎకరాలు విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ను మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్ పాషా, కమిషనర్ కే నరసింహం, మంగళవారంపరిశీలించారు. మున్సిపాలిటీలోని 23 వార్డుల్లో ఉన్నటువంటి వివిధ రకాల తడి పొడి చెత్తను డంపింగ్ యార్డులో వాహనాలు ద్వారా తరలించి నిలువ చేసిన టన్నులకొద్దీ చెత్తను అధునాతన టెక్నాలజీ కల ట్రామిల్ మిషన్ ద్వారా జూన్ 27వ తేదీ నుంచి దాదాపు రెండు నెలపాటు ఈ యంత్రం ద్వారా ఈ చెత్తాచెదారాన్ని ప్లాస్టిక్ సంచులు, మట్టి, గాజు సీసా పెంకులు, ఇలా మూడు రకాలుగా వేరుచేసి చేసి ఎనిమిది ఎకరాల ప్రదేశాన్ని శుభ్రం చేశారు. ఇట్టి ప్రదేశాన్ని చైర్ పర్సన్, కమిషనర్, తోపాటు మున్సిపల్ ఏఈ సురేష్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాష, మున్సిపల్ సిబ్బంది హాజరయ్యారు. మొక్కలు నాటిన చైర్ పర్సన్.... వన మహోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల సరిహద్దు ప్రాంతంలో గల కొత్తలంక పల్లి గ్రామంలోని అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహ్మాన్ కమల్ పాషా, పాల్గొని మంగళవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, రేంజ్ అధికారి ఎల్లయ్య ఫారెస్ట్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



# ఏఐటీయుసి జిల్లా సహాయ కార్యదర్శిగా సముద్రాల..

**.. సత్తుపల్లి ఆగస్టు 25 ప్రభాతవా ర్త**



ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) జిల్లా సహాయ కార్యదర్శిగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శిగా పనిచేస్తున్న సముద్రాల సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు రోజులపాటు సత్తుపల్లి పట్టణంలోని లక్ష్మీప్రసన్న గార్డెన్స్ లో జరిగిన జిల్లా 17వ మహాసభలలో ఈ ఎన్నిక జరిగినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఎన్నికకు సహకరించిన ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వానికి, సీపీఐ జిల్లా నాయకత్వానికి సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఏఐటీయూసీ బలోపేతానికి, సింగరేణి కాలరీస్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలుకొనసాగిస్తామని అన్నారు.

## మాజీ ఎంపీపీని కలిసిన ఎంపీడీఓ

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 25:**

మొండికుంట లో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి నివాసంలో కరకగూడెం ఇంచార్జ్ ఎంపీడీఓ(ఎఫ్ఏసీ)శ్రీనివాస్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో కొల్లు మల్లారెడ్డి అశ్వాపురం ఎంపీపీ గా పదవిలో వున్న సమయంలో శ్రీనివాస్ మండల పరిషత్ కార్యాలయం లో యూడీసీ గా పని చేసి ములుగు జిల్లా మంగపేట మండలం లో ఎంపీఓ గా, పినపాక ఎంపీఓ గా విధులు నిర్వర్తించి కరకగూడెం ఇంచార్జ్ ఎంపీడీఓ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ ను మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## నెల్లిపాక లో వన మహోత్సవం.

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 25:**

నెల్లిపాక గ్రామ పంచాయతీలో సర్పంచ్ ముంద్రు వెంకట రామకృష్ణ ఆధ్వర్యంలో నెల్లిపాక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామీణ పశువైద్య శాల ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించుటను తమ బాధ్యతగా భావించాలని తద్వారా భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత వాతావరణాన్ని అందించుటకు కృషి చేయాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పెంచాలి.



**కూసుమంచి, ఆగష్టు 25 (ప్రభాతవార్త) :**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతా ప్రమాణాలు పెంచాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం నాణ్యత ప్రమాణాలు పెంచి, విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించి ప్రభుత్వ విద్యను కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కర్ణబాబు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సిపిఎం గ్రామశాఖ బృందం సభ్యులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణ కుమారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్య,భోజన, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపిఎం బృందం సభ్యులు పాఠశాలలో తరగతి గదులను పరిశీలించారు. మధ్యాహ్నం భోజన సమయంలో విద్యార్థులతో కలిసి భోజనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ...ప్రాథమిక పాఠశాలలో వర్షం వస్తే 3, 4, 5 తరగతి గదులు కురుస్తున్నాయని,. అలాగే పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం ఒక గదిని కేటాయించగా 1వ తరగతి విద్యార్థులకు తరగతి గది లేక ఒకే తరగతిలో 1వ తరగతి, ఫ్రీ ప్రైమరీ విద్యార్థులను కూర్చోబెట్టడంతో విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందని తెలియజేశారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మరో 5గురు ఉపాధ్యాయులు ఉండాల్సిన పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయాలతోనే 100 మంది విద్యార్థులకు విద్యా బోధన జరుగుతుందని, బాత్రూంలో సౌకర్యం కూడా లేవని సరిగ్గా లేవని, వంట గదులు కూడా లేకపోవడంతో ఆరు బయటనే విద్యార్థులకు భోజనం వండి పెట్టాల్సి వస్తుందని,బృందం పరిశీలనలో తెలిసిందని. తక్షణమే ప్రాథమిక పాఠశాలలో 3 ఉపాధ్యాయులను, వంట గది, బాత్రూంలను, శిథిలావస్థలో ఉన్న బిల్డింగులను తీసివేసి నూతన బిల్డింగ్ ఏర్పాటు చేయాలని, గ్రామంలోని హైస్కూల్లో 112 మంది విద్యార్థులకు బాత్రూంలో సరిగ్గా లేకపోవడంతో విద్యార్థిని, విద్యార్థులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారన్నారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం కొంత మెరుగుపడాల్సిన అవసరం ఉందని, పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మాణం ఎత్తు పెంచాల్సిన అవసరం ఉందని అలాగే పాఠశాలలోనే వాటర్ ట్యాంక్ దగ్గర అప్రశుద్ధంగా ఉందని, దీంతో దోమలు, ఈగలు వృద్ధిచెంది విద్యార్థులకు అనారోగ్య సమస్యలు తెచ్చిపెట్టే అవకాశం ఉందని, తక్షణమే సంబంధిత అధికారులు వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాలను శుభ్రపరచాలని, భోజనాల అనంతరం విద్యార్థులు ప్లేట్లు, చేతులు, కడుక్కోవడానికి వాటర్ ట్యాప్ లు కూడా సరిగ్గా లేవని తక్షణమే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి, ప్రభుత్వ విద్యను కాపాడాలని సిపిఎం బృందం సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కంచర్ల జగన్మోహన్ రెడ్డి, గడ్డం మురళి, సింగం సోమయ్య, సింగం కృష్ణంరాజు, ఎస్ కే ఖాసీ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పౌరహక్కుల సంఘం 18వ మహాసభ

**కూసుమంచి, ఆగష్టు 25 (ప్రభాతవార్త ) :**

పౌర హక్కుల సంఘం (సీఎల్సీ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా 18వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా నాయకులు విప్లవ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం కూసుమంచిలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడంతో పాటు పౌర హక్కులపై అవగాహన పెంపొందించేందుకు పౌర హక్కుల సంఘం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలు, హక్కుల ఉల్లంఘనలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకు మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా 18వ మహాసభలు ఆగస్టు 26న ఖమ్మంలోని లెనిన్ నగర్‌లోని టీపీటీ ఎఫ్ కార్యాలయం వేదికగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు జిల్లాలోని ప్రజా సంఘాలు, పౌర హక్కుల కార్యకర్తలు, ప్రజాస్వామికవాదులు, సామాజిక కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని విప్లవ్ కుమార్ కోరారు.

## విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి




**నేలకొండపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:**

ఆర్థిక అక్షరాస్యత పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆర్బీఐ ఎల్డీవో శ్రీనివాస్ వెల్లడించారు. స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా సౌజన్యంతో నాబార్డ్ ఆధ్వర్యంలో మంగళవారం నేలకొం డపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యత పై విడ్స్ స్వచ్ఛంద సంస్థ వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎల్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత అనేది కష్టపడి సంపాదించిన వాటికి విలువను, గుర్తింపును తీసుకువస్తుందన్నారు. భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలకపాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థులు బ్యాంక్ లో తప్పనిసరిగా ఖాతాలు కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా విద్యార్థి దశ నుంచే పొదుపు చేయడం అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. వివిధ బ్యాంకులలో ఉన్నటువంటి పొదుపు పథకాలు, జీవిత భీమా పథకాల గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ నారాయణ స్వామి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పండుగలా వనమహోత్సవం..

**కూసుమంచి, ఆగష్టు 25 (ప్రభాతవార్త ) :**



నేడు నాటే ప్రతి మొక్క భవిష్యత్ తరాలకు ఉపయోగం ఉంటుందని డి డబ్ల్యూ ఎం ఎఫ్ జిల్లా బా ద్యులు, కూసుమంచి వార్డు సభ్యుడు గుండా ఉపేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం సర్పంచ్ కొండా కృష్ణవేణి, ఏ పి ఓ బాబురావు ఆధ్వర్యంలో గురువాయిగూడెం క్రాస్ రోడ్ వద్ద గల కెనాల్ బండ్ నందు మొక్కలు నాటారు. వీ బీ జి రామ్ జి పథకం ద్వారా మొక్కలు నాటడం పర్యావరణ పరిరక్షణ కు తోడ్పాటు అందిస్తుందని అన్నారు. పని దినాలను 125 రోజులకు పెంచడం పేదల జీవితంలో వారికి ఆర్థిక తోడ్పాటు అందిస్తుంది అనడంలో ఏటువంటి సందేహం లేదన్నారు. గత 25 ఏళ్ల నుంచి ప్రభుత్వ అధినేతగా ప్రజాసేవకు అంకితమైన ప్రధాని నరేంద్ర మోడీ జీవితంలో వీ బీ జి రామ్ జి పథకం ఒక మైలురాయి గా నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నీరజ, ఈ.సీ కరుణ, ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణ, వార్డు సభ్యులు చెరుకుపల్లి వీరయ్య, గోపె వరలక్ష్మీ , మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్, బండారుపల్లి రమాదేవి, కొక్కిరేణి రామనాథం, తదితరులు పాల్గొన్నారు.

## కొక్కిరేణి లో పిచ్చి చెట్లతో అల్లుకున్న ట్రాన్స్ఫార్మర్

**.తిరుమలాయపాలెం ప్రభాత వార్త ఆగష్టు 25.**

కొక్కిరేణి గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కన గతంలో ఉన్న పాత అండర్‌గ్రౌండ్ ఓవర్‌హెడ్ ట్యాంక్ పూర్తిగా నిరుపయోగంగా మారి



శిథిలావస్థకు చేరింది. దాని చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి,వర్షపు నీరు లోపల నిల్వ ఉండటంతో దోమలు , క్రిమి ,కీటకాలకు నిలయంగా మారిం ది. ఇదే ప్రాంతంలో కొత్త ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మించినా ఇప్పటికీ వినియో గంలోకి రాలేదని స్థానికులు చెబుతున్నారు.ఒకటి కూలిపోయే దశలో.. మరొకటి ఉపయోగంలోకి రాని పరిస్థితిలో ఉండటంతో ట్యాంకులు రెండున్నా.. నీళ్ల కోసం ఎదురుచూపులేనా..అంటూ ప్రజలు వ్యంగ్యంగా ప్రశ్నిస్తున్నారు.పాత ట్యాంక్‌ను వెంటనే డిస్మాంటిల్ చేసి,కొత్త ట్యాంక్‌ను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.ప్రమాదానికి నిలయమైన కరెంట్ ట్రాన్స్ఫార్మర్. కొక్కిరేణి గ్రామ పంచాయతీకి కూత వేటు దూరంలో రైతుల వ్యవసాయ బావుల మోటార్ల వినియోగార్థం ట్రాన్స్ఫార్మర్ ని ఏర్పాటు చేశారు కానీ అటి ట్రాన్స్ఫార్మర్ పిచ్చి చెట్లతో తీగల తో కూడిన మొక్కలతో పూర్తిగా అల్లుకొని ఉన్నాయి అటువైపుగా వచ్చిన వ్యక్తులు ఎవరైనా పట్టుకుంటే కరెంట్ షాక్ తో గురికావాల్సి వస్తుంది ఇది తెలిసి కూడా గ్రామపంచాయతీ సిబ్బంది గానీ కరెంటు యాజమాన్యం కానీ పట్టించుకోవట్లేదని గ్రామస్తులు వాపోతున్నారు ఇటి విషయాన్ని గ్రామ సర్పంచ్ దృష్టిలో ఉంచుకొని వాటిని తొలగించి ప్రమాదానికి గురికాకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు




## గ్రామాన్ని హరితవనంలా తీర్చిదిద్దాలి

**నేలకొండపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి గ్రామాన్ని హరితవనంలా తీర్చిదిద్దాలని రాజారాంపేట గ్రామ సర్పంచ్ రాయపూడి రామారావు వెల్లడించారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాల ఆవరణ నందు ఆయన మొక్కలు నాటారు. గ్రామం లోని ప్రభుత్వ స్థలాలు, ఖాళీ ప్రదేశాల్లోను, రోడ్లకు ఇరు ప్రక్కల మొక్కలు నాటాలని చెప్పారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీరస్వామి ( కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, ఆశ వర్కర్, విజయలక్ష్మి, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అలాగే, మంగాపురం తండాలో సర్పంచ్ ధీరావత్ అశోక్ రాణి మొక్కలు నాటారు. అజయ్ తండా గ్రామం నందు ఆ గ్రామ సర్పంచ్ తేజావత్ శివాజీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాలలో చెరువుమాదారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, మంగాపురంతండా గ్రామ పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణమూర్తి, అజయ్ తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్, పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోండి



**నేలకొండపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త:**

రేషన్ లబ్ధిదారులకు అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని అజయ్ తండా గ్రామ సర్పంచ్ తేజావత్ శివాజీ వెల్లడించారు. మంగళవారం నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిపిఓ షేక్. జానీమియా, అజయ్ తండా గ్రామ ఉపసర్పంచ్ తేజావత్ పూల్ సింగ్, వార్డ్ మెంబర్లు తేజావత్ రామ్మోహన రావు, బానోత్ సుశీల, బానోత్ భాష, బానోత్ ధనమ్మ, తేజావత్ కోటమ్మ, గ్రామ పెద్దలు తేజావత్ నరేష్, పుష్య, సక్రు, ఫీల్డ్ అసిస్టెంట్ బానోత్ వెంకటేశ్వర్లు, గ్రామ దీపిక బానోత్ కవిత, వివో అధ్యక్షురాలు భూక్య సక్కుబాయి, ప్రభుత్వ రేషన్ డీలర్ బానోత్ తులసీరామ్, పాల్గొన్నారు. పైనంపల్లి గ్రామం నందు మంగళవారం రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుక్కల నరేష్, ఆ గ్రామ పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సొసైటీ మాజీ చైర్మన్ నల్లాని మల్లిఖార్జునరావు పాల్గొన్నారు. అంతేకాక, రాజేశ్వరపురం గ్రామం నందు రేషన్ లబ్ధిదారులకు ఆ గ్రామ సర్పంచ్ దండా రంగయ్య స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎర్రబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

**తిరుమలయపాలెం ప్రభాత వార్త ఆగష్టు 25.**

మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం డిజిటల్ రేషన్ కార్డుల్పును సర్పంచ్ నల్లమల్ల కీర్తి, జీపీఓ నరేందర్ , వార్డు సభ్యులు, పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల హయాంలో ఏళ్ల తరబడి కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూసినా, గత ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి ఉండేదన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సరికొత్త సాంకేతికతతో కూడిన డిజిటల్ రేషన్ కార్డులను జారీ చేస్తోందన్నారు. ఉచిత బియ్యం ఇతర రేషన్ సరుకులు ఇకపై నేరుగా, సకాలంలో పేదలకు అందుతాయని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో జి పి వో నరేందర్ , పంచాయతీ కార్యదర్శి భూక్య సురేష్, గ్రామ పెద్దలు ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్ వార్డు సభ్యులు, వంగూరి కవిత, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల విశేష కృషి... గిరిజన ప్రాంతంలో విద్యాజ్యోతి

**అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల**

**ఏళ్ల నాటి కల సాకారం**

**రఘునాథపాలెంలో 13 ఎకరాల్లో గురుకుల్ పాఠశాల**

**1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన**

**లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక వసతులు**

**నిరుపేద విద్యార్థులకు 10 శాతం ఉచిత సీట్లు**

**నేడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా భూమిపూజ, శంకుస్థాపన**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతంలో విద్యా ప్రమాణాలను మరింత పెంచడంతో పాటు, ఖమ్మం పట్టణం, ఖమ్మం జిల్లా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు సైతం నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించే దిశగా మరో కీలక అడుగు పడుతోంది. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం జింకలతండా పరిధిలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామినారాయణ గురుకుల్ పాఠశాల నిర్మాణానికి రంగం సిద్ధమైంది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ఏర్పాటు కార్యరూపం దాల్చింది. పాఠశాల నిర్మాణానికి నేడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భూమిపూజ చేసి శంకుస్థాపన చేయనున్నారు.

**13.10 ఎకరాల్లో స్వామినారాయణ గురుకులం..**

రఘునాథపాలెం రెవెన్యూ పరిధిలో పాఠశాల ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూమిని గుర్తించాలని



హైదరాబాద్‌కు చెందిన శ్రీ స్వామినారాయణ గురుకుల్ నిర్వాహక సంస్థ తరఫున సాధు శుక్‌వల్లభాస్ చేసిన విజ్ఞప్తి మేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం క్షేత్ర స్థాయి సర్వే నిర్వహించింది. తొమ్మిది సర్వే నంబర్లలో మొత్తం 13 ఎకరాల 10 గుంటల భూమిని పాఠశాల ఏర్పాటుకు అనువైనదిగా గుర్తించింది. ఎకరాకు రూ.11.25 లక్షల మార్కెట్ విలువను సిఫారసు చేస్తూ కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఈ ప్రతిపాదనను తెలంగాణ రాష్ట్ర భూ నిర్వహణ ప్రాధికార సంస్థ (టీజీఎల్ఎంఏ) పరిశీలించి ఆమోదించింది. అనంతరం ప్రభుత్వం రెవెన్యూ (భూ నిర్వహణ) శాఖ ద్వారా జీ.ఓ.ఎం.ఎస్.నం.71, తేదీ 09082024న జారీ చేసింది. ఆర్థిక శాఖ ముందస్తు అనుమతితో జారీ చేసిన ఈ ఉత్తర్వులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ సంతకం చేశారు.

**1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్య..**

స్వామినారాయణ గురుకుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన అందించనున్నారు. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో పాఠశాల భవనాలు, విద్యార్థులకు అవసరమైన ఆధునిక సౌకర్యా లతో క్యాంపస్ రూపుదిద్దుకోనుంది. విద్యతో పాటు మానవతా విలువలు, సంస్కృతి, సంప్రదా యాలు, కుటుంబ వ్యవస్థ, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా విద్యా బోధన సాగనుంది. ఆధునిక విద్యతో పాటు భారతీయ విలువలను విద్యార్థుల్లో పెంపొందించేలా గురుకుల్ విద్యా విధానం ఉండనుంది.

**తెలంగాణలో స్వామినారాయణ గురుకుల్‌కు ఇది 4వ విద్యాసంస్థ...**

స్వామినారాయణ గురుకుల్ విద్యాసంస్థలు ఇప్పటికే తెలంగాణలోని పలు ప్రాంతాల్లో విద్యను అందిస్తున్నాయి. జింకలతండాలో ఏర్పాటు కానున్న ఈ గురుకుల్ పాఠశాల తెలంగాణ రాష్ట్రంలో స్వామినారాయణ గురుకుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న 4వ విద్యాసంస్థగా నిలవనుంది. రాష్ట్రంలో ఇప్పటికే హైదరాబాద్/వేవెళ్ల, జడ్చర్ల, సూర్యాపేట ప్రాంతాల్లో స్వామినారాయణ గురుకుల్ విద్యాసంస్థలు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు కానున్న ఈ పాఠశాలతో రాష్ట్రంలో గురుకుల్ విద్యా సంస్థల సంఖ్య నాలుగుకు చేరనుంది. జింకలతండాలో ఏర్పాటు కానున్న గురుకుల్ పాఠశాల కూడా రాష్ట్రంలోని ప్రముఖ గురుకుల్ విద్యాసంస్థల సరసన నిలవనుంది. ఖమ్మం జిల్లాలో ఇలాంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ఏర్పాటవడం విద్యార్థులు, తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది.

ఖమ్మం పట్టణం, ఖమ్మం జిల్లా, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ప్రజలతో పాటు పొరుగు జిల్లాల విద్యార్థులకు కూడా ఈ పాఠశాల నాణ్యమైన విద్యకు ఒక ముఖ్యమైన కేంద్రంగా మారనుంది.

**నిరుపేద పిల్లలకు 10 శాతం ఉచిత సీట్లు..**

పాఠశాలకు భూమిని కేటాయించే సమయంలో ప్రభుత్వం ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని కీలక షరతును విధించింది. జీ.ఓ.ఎం.ఎస్.నం.571 (2012) నిబంధనల ప్రకారం పాఠశాలలో అందుబాటులో ఉండే సీట్లలో 10 శాతం సీట్లను ఎలాంటి ఫీజు లేకుండా నిరుపేద విద్యార్థులకు కేటాయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు అప్పగించారు. దీంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందే అవకాశం లభించనుంది. బీఎస్ఓ.23 ప్రకారం భూమి కేటాయింపు, బీఎస్ఓ.24 ప్రకారం వినియోగానికి సంబంధించిన సాధారణ షరతులు వర్తిస్తాయని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

**నేడు మంత్రి తుమ్మల చేతుల మీదుగా శంకుస్థాపన..**

ప్రభుత్వ అనుమతులతో పాఠశాల ఏర్పాటుకు మార్గం సుగమం కావడంతో జింకలతండా ప్రాంతంలో హర్షం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో నేడు నిర్వహించనున్న కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాఠశాల నిర్మాణానికి భూమిపూజ చేసి, శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాలతో పాటు ఖమ్మం జిల్లా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ఈ విద్యాసంస్థ ఏర్పాటు జరుగుతోందని పేర్కొననున్నారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, మానవతా విలువలను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని, స్వామినారాయణ గురుకుల్ విద్యా విధానం ఈ లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని మంత్రి చెప్పనున్నారు.. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, గురుకుల నిర్వాహక ప్రతినిధులు పాల్గొననున్నారు.

**గిరిజన ప్రాంత విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త బాట..**

విద్య అనేది కేవలం ఉద్యోగ అవకాశాలకు మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, సమాజ నిర్మాణానికి, విలువల పరిరక్షణకు దోహదపడాలని భావించే గురుకుల్ విద్యా విధానం ఖమ్మం జిల్లాకు రావడం ఒక ముఖ్యమైన పరిణామంగా భావిస్తున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఏళ్ల నాటి ఆకాంక్ష సాకారం కావడంతో, జింకలతండాలో ఏర్పాటు కానున్న స్వామినారాయణ గురుకుల్ భవిష్యత్తులో ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి ఖమ్మం, చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, సంస్కృతి, సంప్రదాయాలు, మానవతా విలువలను అందించే ప్రతిష్ఠాత్మక విద్యా కేంద్రంగా నిలవనుంది.

# ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు చర్యలు చేపట్టాలి

**నీట్‌పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ సంజయ్ జాజు**



**కొత్తగూడెం, ఆగష్టు 25 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో నెలకొన్న సీజనల్ పరిస్థితు లు, ఎల్ నినో ప్రభావం, ఈ నెల 30న నిర్వహించనున్న నీట్‌పీజీ ప్రవేశ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక రంగ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివా లయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షి



ంచారు. ఎల్ నినో ప్రభా వంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని, తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగుతో పాటు పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఉద్యాన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సీఎస్ సూచించారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నెల 30న నిర్వహించనున్న నీట్‌పీజీ ప్రవేశ పరీక్షకు పరీక్షా కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, భద్రత, రవాణా తదితర ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సీఎస్ సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ టూరిజం 2047 పాలసీలో భాగంగా జిల్లాల్లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను గుర్తించి మౌలిక సదు పాయాలు, కనెక్టివిటీ, పరిశుభ్రత, పర్యాటకుల సౌకర్యాలను మెరుగుపరచా లని తెలిపారు. స్పిరిచువల్, హెరిటేజ్, ఎకో, క్రాఫ్ట్ టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రాష్ట్రంలో గుర్తించిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి తెలంగాణ బ్రాండ్‌ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తరించేందుకు కృషి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. అనం తరం అధికారులతో మాట్లాడుతూ... జిల్లా లో ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతు లకు ప్రత్యామ్నాయ పంటలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, నీట్‌పీజీ పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.

జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను గుర్తించి వాటి అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టా లని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సునీత, వ్యవ సాయ శాఖ అధికారి బాబురావు, భూగర్భ జల శాఖ ఏడి రమేష్, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, జిల్లా ఇంటర్మీ డియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు సంబం ధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**కన్నుల పండువగా వన మహోత్సవం**

**సెంట్రల్ పార్క్‌లో మొక్కలు నాటిన కలెక్టర్**

**కొత్తగూడెం, ఆగస్టు 25 ప్రభాతవార్త**



వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. ఇల్లందు క్రాస్‌రోడ్‌లోని చలమల శ్రీనివాసరావు మెమోరియల్ సెంట్రల్ పార్క్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, అవి మనుగడ సాగించేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం, రక్షణ కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాల విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు తమ ఇళ్ల వద్ద, పాఠశాల ఆవరణల్లో, పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, అది వృక్షంగా ఎదిగే వరకు సంరక్షిస్తే పర్యావరణ పరిరక్షణలో ఎంతో కీలకమైన మార్పు తీసుకురాగలమన్నారు. ప్రస్తుత తరంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే దుకు పచ్చదనం ఎంతో అవసరమని తెలిపారు. జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతి నిధులు, అధికారులు, విద్యార్థులు సమష్టిగా కృషి చేసి వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికా రులు, సంబంధిత శాఖల అధికా రులు, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబి వేడుకలు మత సామరస్యానికి ప్రతీక కావాలి

**ఇల్లందు, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకొని ఇల్లందు పోలీస్ స్టేషన్‌లో ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులతో శాంతి భద్రతలపై ముందస్తు సమావేశం నిర్వహించారు. రేపు జరిగే వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరగాలని డీఎస్పీ వెంకన్న బాబు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబి పండుగ ప్రేమ, మానవత, పరస్పర గౌరవం వంటి విలువలను చాటిచెప్పే పవిత్ర సందర్భంగా పేర్కొన్నారు. పండుగలను మత సామరస్యాన్ని పెంపొందించే వేదికగా భావించి ప్రతి ఒక్కరూ సోదరభావంతో



పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎవరి మత విశ్వాసాలను, సంప్రదాయాలను కించపరిచే వ్యాఖ్యలు చేయరాదని, ఇతరుల ఆచారాలను అవమానించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే సందేశాలు, పుకార్లు ప్రచారం చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఊరేగింపులు, ప్రార్థనలు, ఇతర కార్యక్రమాలు పోలీసు శాఖ సూచనల మేరకు నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, అన్ని మతాల పండుగలను పరస్పర గౌరవంతో జరుపుకోవడం సమాజ ఐక్యతకు బలమని తెలిపారు. సీఐ తాటిపాముల సురేష్ మాట్లాడుతూ పండుగ సందర్భంగా పట్టణంలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ ప్రతినిధులు, యువకులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టుల పాదయాత్ర

**.ఏన్కూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త**

: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ..తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఖమ్మం జి ల్లా ఆధ్వర్యంలో జర్నలిస్టులతో చేపట్టిన పాదయాత్ర మంగళవారం మండల కేంద్రమైన ఏన్కూరు గ్రామానికి చేరు కుంది. మూడోవ రోజుకు చేరుకున్న పాదయాత్రకు స్థానిక జర్నలిస్టులు..వివిధ రాజకీయ పార్టీల నాయకులు..ప్రజ లు ఘనస్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. కారేపల్లి..కామేపల్లి గ్రామాల మీదుగా సాగిన జర్నలిస్టులతో పాద యాత్ర తూతక్కలింగన్నపేట గ్రామమునకు చేరుకున్నది. అనంతరం అక్కడి నుంచి జర్నలిస్టులు పాదయాత్ర చేసు కుంటూ ఏనుకూరు ప్రధాన సెంటర్ మీదుగా మండల తహసీల్దార్ కార్యాలయం వరకు నినాదాలతో



కొనసాగింది. అనంతరం మండల తహసిల్దార్ శేషగిరిరావుకీ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ..ప్ర జా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టులకు సొంత ఇంటి స్థలం లేకపోవడం బాధాకరమన్నా రు. అనంతరం ఖమ్మం జిల్లా టి డబ్ల్యూ జే ఎఫ్ అధ్యక్షుడు ఖదీర్ మాట్లాడుతూ..జర్నలిస్టుల ఆ త్మగౌరవం..భవిష్యతు..భద్రత కోసం ఇళ్ల స్థలాల సాధన ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామని..అర్హులైన ప్రతి జర్నలి స్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు పోరాటం ఆగదని ఆయన తెలిపారు. మండలంలోని అర్హులైన జర్నలిస్టు లందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు..వివిధ మండ లాల విలేఖరులతో పాటు సీపీయం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, సీపీఐ మండల కార్యదర్శి జా గర్లమూడి రంజిత్ కుమా ర్, గుగులోతు లచ్చిరాం నాయక్, నిమ్మల నాగేశ్వరరావు, మండల విలేఖరులు శ్రీనివాసరా వు, కృష్ణమాచారి, వి ా వ రా మ్, గోపాలరావు, గోపికృష్ణ, రాంబాబు, అ శోక్ రెడ్డి, నరసింహ, సాయి తదితరులు పాల్గొన్నా రు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే జారెఆదినారాయణ పేర్కొన్నారు. మండలంలోని ఊట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వంఅటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రస్తుత తరంతో పాటు భవిష్యత్ తరాలకు కూడా స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం అందాలంటే పెద్ద ఎత్తున మొక్కలునాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో పచ్చదనం పెరిగేలా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, తమ ఇళ్ల పరిసరాల్లో, పాఠశాలల వద్ద, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటిన తర్వాత వాటికి క్రమం తప్పకుండా నీరు అందించడం, పశువుల నుంచి రక్షించడం, పెరిగే వరకు సంరక్షించడం ద్వారా వన మహోత్సవం లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమాలను కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను ఒక బాధ్యతగా భావించి సంరక్షిస్తేనే కార్యక్రమానికి నిజమైన ఫలితం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అటవీశాఖ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం చురుగ్గా మొక్కలు నాటాలి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 25:**

పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు, అధ్యాపకులు చురుగ్గా పాల్గొనాలని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటా లని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ యర్నం చిన్నప్పయ్య పిలుపునిచ్చారు. ఆయన మంగళవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కొనసాగుతున్న జీఎంఆర్ మోడల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు.

అనంతరం కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుతుందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ పీవీవీ రమణమూర్తి మాట్లాడుతూ, పరిమిత సౌకర్యాలు ఉన్నప్పటికీ డిగ్రీ కళాశాల అందిస్తున్న సహకారంఅభినందనీయమన్నారు. టీఎస్‌పాలా అధ్యక్షుడు జి. ఉదయభాస్కర్ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీ జేఏసీ చైర్మన్ తల్లా శ్రీనివాస్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో వనమహోత్సవం



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు25:**

మణుగూరు మండలం గుట్టమల్లారం రైతువేదికలో నేడు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు కలిసి రైతువేదిక ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ బి. తాతారావు, ఏఓ వి. రాహుల్ రెడ్డి, హెచ్ఓ సాయి కృష్ణ, ఏఈఓ డా. కొమరం లక్ష్మణ్ రావు, ఆత్మ చైర్మన్ అవుల సర్వేశ్వర రావు, ఆత్మ డైరెక్టర్ కుర్రి చలపతి రావు, సర్పంచ్ కారం పూజ, ఉపసర్పంచ్ కొమరం మధుకిరణ్ రైతులు కొంద్రు మల్లేష్, బత్తుల శ్రీనివాసరావు, దొడ్డపనేని మధు పాల్గొన్నారు.

## చర్చలు విఫలమైతే సమ్మె తప్పదు



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 25:**

ఈనెల 27న లేబర్ కమిషనర్ సమక్షంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తో జరగనున్న చర్చలు విఫలమైతే సింగరేణిలో సమ్మెకు కార్మికులందరూ సిద్ధంగా ఉండాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై. రామ్‌గోపాల్ పిలుపునిచ్చారు. ఆయన మంగళవారం కేపీయూజీ భూగర్భ గని వద్ద జరిగిన సభలో పలువురు కార్మికులు ఏఐటీయూసీ లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికుల పెరక్స్ పై ఇన్‌కమ్ టాక్స్ మినహాయింపు, సొంత ఇంటి పథకం, మెడికల్ ఇన్వాలిడేషన్ వంటి 31 ప్రధాన డిమాండ్లతో యాజమాన్యానికి ఇప్పటికే సమ్మె నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. పలుమార్లు చర్చలు వాయిదా పడ్డా, ఈనెల 27న జరిగే చర్చల్లో యాజమాన్యం సానుకూలంగా స్పందించకపోతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెకు వెళ్తామని, దీనికి మేనేజ్‌మెంటే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాగే, గడిచిన ఆర్థిక సంవత్సరపు లాభాలను తక్షణమే ప్రకటించి, కార్మికులకు 40 శాతం లాభాల వాటాను చెల్లించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులకు జూలై 1 నుండి అమలు కావాల్సిన 12వ వేతన ఒప్పందంపై కేంద్ర ప్రభుత్వం, కోల్ ఇండియా మేనేజ్‌మెంట్ వెంటనే స్పందించాలని, యూనియన్ పిలుపునిచ్చే పోరాట కార్యక్రమాలను కార్మికులందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, ఆఫీస్ బేరర్ బి. సురేందర్‌రావు, ఆంటోని రవికుమార్, నాగేశ్వరరావు, గౌతమ్, ప్రవీణ్, రాకేష్, కృష్ణంరాజు, వంశీ, రఘు, రాజీవ్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీలో ˜వాకిన్ ప్రవేశాలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 25:**

మణుగూరు ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీ లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 25 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు వాకిన్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఓ. సారంగపాణి మంగళవారం తెలిపారు. ఐటీఐలోని ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానిక్ డిజిల్ ట్రేడ్‌లతో పాటు ఏటీసీలోని అన్ని ట్రేడ్‌లలో ప్రవేశాలు కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నేరుగా కళాశాలకు వచ్చి ప్రవేశం పొందవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోని వారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో వచ్చి కళాశాలలోనే ఆన్‌లైన్ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 29 నుంచి సెప్టెంబర్ 5 వరకు ప్రతిరోజూ ఉదయం 11 గంటలలోపు కళాశాలకు చేరుకోవాలని సూచించారు. పినపాక నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నిక..

**కూసుమంచి, ఆగష్టు 25 (ప్రభాతవార్త ) :**



తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కొణిజర్ల మండలం గోపవరం సర్పంచ్ అబ్బూరి హరిబాబు, ప్రధాన కార్యదర్శిగా కూసుమంచి మండలం గురువాయిగూడెం సర్పంచ్ బానోత్ బిక్షం నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగరంలోని ఓ ప్రైవేటు హాల్ లో పంచాయితీ రాజ్ చాంబర్స్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పుసులూరి నరేందర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సర్పంచుల సంఘం చైతన్య సదస్సులో వీరిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించాలంటే ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని తెలిపారు. సర్పంచ్, కార్యదర్శులకు చెక్ పవర్ ను పునరుద్ధరిస్తూ 73,74 వ రాజ్యాంగ సవరణల ప్రకారం 243జి ఆర్టికల్ లోని 29 అంశాలను పంచాయితీలకు బదిలీ చేయాలని కోరారు. బడ్జెట్ లో 50 శాతం నిధులను కేటాయిస్తూ రిజిస్ట్రేషన్, మైనింగ్, రాయల్టీ రూపంలో రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సర్పంచుల గౌరవ వేతనం 30 వేల రూపాయలు చెల్లించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి ఎక్కినా పీటముడి వీడని సమస్య..

**కార్యదర్శిని మార్చలేదు.. ఆమె తీరు మారలేదు..**

**అభివృద్ధికి అడ్డంకులు ..సంక్షేమ పథకాల్లో నిర్లక్ష్యం .**

**ఎవరికైనా కంప్లైంట్ చేసుకోండి అంటూ అధికార స్వరం..**

**పంచాయితీ కార్యదర్శి తీరుపై సర్పంచ్ ప్రవళిక తీవ్ర ఆగ్రహం**

**..చుంచుపల్లి ఆగస్ట్ 25 ప్రభాతవార్త.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం 3ఇంక్లైన్ గ్రామ పంచాయతీలో అధికారుల నిర్లక్ష్యం, కార్యదర్శి మొండి వైఖరి వల్ల గ్రామ పాలన పూర్తిగా స్తంభించిపోయింది. గ్రామాభివృద్ధిని అడ్డుకుంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో అలసత్వం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయాలని కోరుతూ గ్రామ పాలకవర్గం మొత్తం కలసి ఆగస్టు 17న«ప్రజావాణి»లో దరఖాస్తు చేసుకున్నా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. పాలకవర్గం ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించకుండా మండల స్థాయి అధికారులు సదరు కార్యదర్శి కే విధులు అప్పగించడంతో పెన్షన్ దరఖాస్తుల ఆన్లైన్ చేయడంలో కార్యదర్శి తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు సంబంధించి పెన్షన్ దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడానికి ఈ నెల 31వ తేదీతో గడువు ముగుస్తోంది. అయినప్పటికీ కార్యదర్శి ఉద్దేశపూర్వకంగా ఆన్‌లైన్ ప్రక్రియను పక్కనబెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సర్పంచ్ ప్రవళిక ఆరోపించారు. కార్యదర్శి సృష్టిస్తున్న అడ్డంకుల వల్ల అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించలేకపోతున్నామని, ప్రతి అభివృద్ధి పనిలోనూ కావాలనే అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. తనపైనే అధికారులకు ఫిర్యాదు చేస్తారా అంటూ ఫిర్యాదు చేసిన నాటి నుంచి కార్యదర్శి వేధింపులు మరింతగా పెంచారని పాలకవర్గ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. "ఎవరికైనా కంప్లైంట్ చేసుకోండి" అంటూ అధికార స్వరంతో తీవ్ర నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని తెలిపారు. జిల్లా అధికారులకు విన్నవించినా కార్యదర్శిని మార్చకపోవడం, ఆమె తీరులో ఎలాంటి మార్పు రాకపోవడంపై ప్రజాప్రతినిధులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పెన్షన్ దరఖాస్తుల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని 3 ఇంక్లైన్ గ్రామ పాలకవర్గం డిమాండ్ చేసింది. ప్రజా సంక్షేమాన్ని పక్కనబెట్టి వేధింపులకు గురిచేస్తున్న కార్యదర్శిపై కఠిన చర్యలు తీసుకుని, గ్రామాభివృద్ధి వేగవంతమయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. చుంచుపల్లి ఎంపీడీవో సుభాషిని వివరణ.. త్రీ ఇంక్లైన్ గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్ మధ్య చోటుచేసుకున్న వివాదంపై వివరణ కోరగా ఆమె మాట్లాడుతూ ప్రింట్ లైన్ గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు పాలకవర్గం కార్యదర్శి మార్చాలని ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారని అట్టి విషయాన్ని జిల్లా అధికారులకు తెలియపరచడం జరిగిందని, జిల్లా అధికారుల సమయం తీసుకుని సర్పంచ్ మరియు కార్యదర్శి మధ్య సమన్వయం చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. పెన్షన్ దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేసే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల విజయోత్సవ సభను జయప్రదం చేయండి

**కల్లూరు, ఆగష్టు 25, ప్రభాతవా ర్త**

1969 నుండి ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమాల్లో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి వారికి పెన్షన్లు, ఇంటి స్థలాలు, ఉచిత విద్య, వైద్యం ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ గడిచిన 12 సంవత్సరములుగా రాష్ట్ర హైకోర్టులో పోరాటం చేసిన మూలంగా 49 మంది ఉద్యమకారులను గుర్తించి రాష్ట్ర హైకోర్టు వారు ఉద్యమకారులకు పెన్షన్లు 250 గజాల ఇంటి స్థలం కల్పించాలని జూలై 30వ తేదీన తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నలమాస స్వామి. ఖమ్మం జిల్లా అధ్యక్షులు తల్లపురెడ్డి నర్సిరెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ నలమాస స్వామి అధ్యక్షతన హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో విటల్, తక్కెళ్ళ రాజేశ్వరరావు, మంద ఎల్లయ్య, జూలూరి గౌరీ శంకర్, సీనియర్ జర్నలిస్ట్, పాశం యాదగిరి పాల్గొంటున్నారని ఈ సభలో తొలి తెలంగాణ ఉద్యమకారులు పాల్గొనాలని తల్లపురెడ్డి నరసింహారెడ్డి కోరారు..

## రాష్ట్రమహిళా అభివృద్ధి సంఘం మెంబర్గా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే.....




**సత్తుపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త**

టిపిసిసి ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ లైబ్రరీ చైర్ పర్సన్, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కు రాష్ట్ర మహిళ శిశు అభివృద్ధి, దివ్యాంగుల, వృద్ధుల కమిటీ మెంబర్గా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మంగళవారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సాంబార్లో స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దెళ్ళ శ్రీధర్ బాబుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మహిళా శిశు అభివృద్ధి వికలాంగులు వృద్ధుల మెంబర్గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కమిటీకి చైర్ పర్సన్ గా ప్రభుత్వం నియమించిన చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు నలంద పద్మావతి రెడ్డి, యశ్విని మామిడాల, పటోల సబితా ఇంద్రారెడ్డి, వాకాటి సునీతలక్ష్మారెడ్డి, కోవా లక్ష్మీ లను ఈ కమిటీ మెంబర్లుగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈరోజు ప్రమాణ స్వీకారం అనంతరం తొలిసారిగా చైర్ పర్సన్ ఫర్నికా రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఐటీ మంత్రి దుదెళ్ల శ్రీధర్ బాబు లా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుకు ఈ పదవి ఇచ్చినందుకు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామాల్లో వన మహోత్సవం విజయవంతం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 25:**



మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రతిష్టాత్మకంగా మంగళవారం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమం విజయవంతమైంది. ఆయా గ్రామ పంచాయతీల సర్పంచుల ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాలను అట్టహాసంగా నిర్వహించారు. వన మహోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి శ్రీలత హాజరయ్యారు. జూలూరుపాడు, పాపకొల్లు, కొత్తూరు గ్రామ పంచాయతీల్లో జరిగిన వన మహోత్సవాల్లో ఆమె పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మొక్కలను నాటడంతో పాటు, వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులతో పాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి, ఎంపీఓ తులసీరామ్, ఏపీఓ రామారావు, ఈజీఎస్, ఐకెపి, అటవీశాఖ ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## దివ్యాంగులపై జాలి దయ చూపండి ఎంపీ ఓ ఆర్ హరికృష్ణ చూపండి



**తల్లాడ ఆగస్టు 26 ప్రభాతవార్త**

వికలాంగుల పట్ల ప్రతి ఒక్కరు జాలి దయ చూపాలని వికలాంగుల అభ్యున్నతికి స్వచ్ఛంద సంస్థలు పాటుపడాలని ఎంపీ ఓ ఆర్ శ్రీ హరికృష్ణ విజ్ఞప్తి చేశారు మంగళవారం తల్లాడకు చెందిన ఇజ్రాయిల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓ మహిళకు వీల్ చైర్ పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వాలు సహకారం అందిస్తున్నాయని స్వచ్ఛంద సంస్థలు కూడా తమవంతు కర్తవ్యం గా సేవా కార్యక్రమాలు చేసినప్పుడు వారిలో ఆత్మస్వర్యం పెరుగుతుందని గుర్తు చేశారు బత్తుల నాగేంద్రమ్మకు వీల్ చైర్ బహూకరించారు ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ వెంకటేశ్వరరావు నారపోగు ప్రసాద్ దారేది బాబు చల్ల దుర్గాప్రసాద్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సిరిపురం మేజర్ లో పంట పొలాలకు నిరంధిస్తాం

**అభివృద్ధిని చూసి ఓర్వలేకే సండ్ర విమర్శలు**

**కాంగ్రెస్ నాయకులు విమర్శ**



**తల్లాడ ఆగస్టు 25 ప్రభాతవార్త**

సీతారామ ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది మాజీ సీఎం కేసీఆర్ అని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వ్యాఖ్యానించడానికి మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా తప్పుపట్టారు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004 సంవత్సరంలోని సీతారామ ప్రాజెక్టుకు ఖమ్మం జిల్లాలో భూమి పూజ చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ సాగునీటి రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మిరెడ్డి డిసిసి కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దుండేటి వీరారెడ్డి జక్కంపూడి కిషోర్ ఆరోపించారు మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి 30 నెలల్లో చేసి చూపించారని సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు అందించడం కోసం సిరిపురం మేజర్ ను పటిష్ట పరచడంలో భాగంగా మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని దీంతో రైతులకు సిరిపురం మేజర్ లో తీవ్ర అన్యాయం జరిగింద

## 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 25:**

మండల కేంద్రమైన జూలూరుపాడులో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 8 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్థానిక పోలీసులు మంగళవారం ఉదయం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు జూలూరుపాడు గ్రామ పరిధిలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. అనుమానాస్పదంగా ఉన్న ఆటోను ఆపి సోదా చేయగా 16 ప్లాస్టిక్ సంచుల్లో సుమారు 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఆటోను నడుపుతున్న కొమ్మినేని నాగేశ్వరరావును అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి రేషన్ బియ్యంతో పాటు రేషన్ బియ్యం తరలించడానికి ఉపయోగించిన ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఏఎస్ఐ సుబ్బారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఉచ్చులో చిక్కి.. ప్రాణాల కోసం పోరాడి.. తల్లీబిడ్డా మృతి

**వేటగాళ్ల క్రూరత్వానికి గర్భిణీ దుప్పి బలి..**
**కాపాడేందుకు అటవీ సిబ్బంది శ్రమించినా దక్కని ఫలితం**
**వెటర్నరీ వైద్యులు అందుబాటులో లేకపోవడంపై విమర్శలు**
**వన్యప్రాణుల రక్షణపై మరింత అప్రమత్తత అవసరమంటున్న జంతు ప్రేమికులు**

**పాల్వంచ, ఆగష్టు 25 ప్రభాతవార్త:**

అడవిలో స్వేచ్ఛగా సంచరిస్తూ ఉండాల్సిన ఓ నిండు గర్భిణీ దుప్పి.. వేటగాళ్లు అమర్చిన ఉచ్చుకు చిక్కి తీవ్ర గాయాలతో ప్రాణాలు విడిచింది. తన ప్రాణాలను కాపాడుకునేందుకు నరకయాతన అనుభవించిన ఆ మూగజీవి.. చివరికి కడుపులో ఉన్న పిండంతో సహా మృత్యువాత పడటం అక్కడున్న వారిని కలచివేసింది. వన్యప్రాణులపై మనిషి సాగిస్తున్న క్రూరత్వానికి ఈ ఘటన మరో నిదర్శనంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మాదారం గ్రామ సమీప అటవీ ప్రాంతంలో మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుంది. పాల్వంచ ఫారెస్ట్ బీట్ పరిధిలో అటవీ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న సమయంలో తీవ్ర గాయాలతో అటూ ఇటూ తిరుగుతున్న దుప్పి వారి కంటపడింది. వెంటనే స్పందించిన సిబ్బంది దుప్పిని రక్షించి పాల్వంచ వెటర్నరీ ఆసుపత్రికి తరలించారు. బతికించేందుకు ప్రయత్నం.. కానీ ఆలస్యంతీవ్ర గాయాలతో ఉన్న దుప్పికి వెంటనే వైద్యం అందించి ప్రాణాలు





కాపాడాలని అటవీ సిబ్బంది ప్రయత్నించారు. అయితే ఆసుపత్రికి తీసుకెళ్లిన సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో చికిత్స ఆలస్యమైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాదాపు గంటన్నర నుంచి రెండు గంటల తర్వాత ఎమర్జెన్సీ విధుల్లో ఉన్న డాక్టర్ ఇందుతేజ అక్కడికి చేరుకుని చికిత్స ప్రారంభించారు. అయితే అప్పటికే దుప్పి పరిస్థితి విషమంగా మారింది. చికిత్స అందిస్తుండగానే అది మృతి చెందింది. వైద్య పరీక్షల్లో దుప్పి గర్భంతో ఉన్నట్లు గుర్తించడంతో పరిస్థితి మరింత విషాదంగా మారింది. కనీసం కడుపులోని పిండాన్నైనా కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో అక్కడున్న అటవీ సిబ్బంది, ఇతరులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఒక్క ఉచ్చు.. రెండు ప్రాణాలువేటగాళ్లు అమర్చిన ఉచ్చు దుప్పి శరీరాన్ని తీవ్రంగా గాయపరిచినట్లు తెలుస్తోంది. గాయాల కారణంగా భారీగా రక్తస్రావం కావడంతోనే దుప్పి మృతి చెందినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఒక మూగజీవి ప్రాణం కోల్పోవడమే విషాదకరమంటే.. దాని కడుపులో మరో ప్రాణం ఉండటం ఈ ఘటనను మరింత హృదయవిదారకంగా మార్చింది. వైద్య సేవల్లో జాప్యమే కారణమా? దుప్పిని అటవీ సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి తీసుకెళ్లినా వైద్యులు అందుబాటులో లేకపోవడంపై స్థానికులు, జంతు ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో వైద్యం అందితే దుప్పి ప్రాణాలు దక్కేవా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అయితే వైద్యుల అందుబాటుపై వచ్చిన ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. వన్యప్రాణులు గాయపడినప్పుడు అత్యవసర వైద్యం అందించే వ్యవస్థ మరింత బలోపేతం కావాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు. అడవుల్లో గాయపడిన మూగజీవులను కాపాడేందుకు అటవీ, వెటర్నరీ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. ఉచ్చుల వేటకు అడ్డుకట్ట ఎప్పుడు? వన్యప్రాణుల వేట నిషేధం ఉన్నప్పటికీ అడవుల్లో ఉచ్చులు ఏర్పాటు చేసి మూగజీవుల ప్రాణాలను బలిగొంటున్న వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఒక్క దుప్పి మృతి ఘటనగా కాకుండా.. అడవుల్లో వన్యప్రాణుల భద్రతపై హెచ్చరికగా ఈ ఘటనను పరిగణించాలని కోరుతున్నారు. మాదారం పరిసర అటవీ ప్రాంతాల్లో ప్రత్యేక గస్తీ నిర్వహించి ఉచ్చులను గుర్తించి తొలగించడంతో పాటు వాటిని ఏర్పాటు చేస్తున్న వ్యక్తులను గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు. వన్యప్రాణులు మన అడవులకు అలంకారం మాత్రమే కాదని.. పర్యావరణ సమతుల్యతలో కీలక భాగమని, వాటి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జంతు ప్రేమికులు పేర్కొంటున్నారు. ఓ మూగజీవి తన ప్రాణం కోసం పోరాడింది.. తన కడుపులోని మరో ప్రాణాన్ని ఈ లోకాన్ని చూడకుండానే కోల్పోయింది. ఇకనైనా ఇలాంటి ఉచ్చులు మరో ప్రాణాన్ని బలితీసుకోకుండా అటవీ శాఖ కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## హుస్సేన్ నాయక్‌కు ఘన స్వాగతం
## గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి



**పాల్వంచ, ఆగష్టు 25 ప్రభాతవార్త:**

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌కు బీజేపీ సీనియర్ జిల్లా నాయకుడు భూక్యా సీతారాం నాయక్ నివాసంలో ఘన స్వాగతం లభించింది. బంజారా మాజీ సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు హుస్సేన్ నాయక్‌కు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే బంజారా సర్పంచ్‌గా విజయం సాధించిన



భూక్యా దివ్యశ్రీని అభినందించారు. భవిష్యత్‌లో మంచి ప్రజాప్రతినిధిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం బీజేపీ నాయకులతో సమావేశమైన ఆయన గిరిజనుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, బిజ్జం శ్రీనివాసరెడ్డి, బీరకా సాయి, రహీమ్, వెంకన్న, హరిచంద్ర నాయక్, జానకిరామ్, భూక్యా వెంకటేష్, బాలు నాయక్, బానోత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో భవన నిర్మాణ కార్మికుని మృతి

**మధిర ఆగష్టు 25 ప్రభాతవార్త**

భవన నిర్మాణ పనులలో భాగంగా విద్యుత్ షాక్ గురై ఒక కార్మికుడు మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం మధిరలో జరిగింది. వివరాల మేరకు మధిర మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీ నందు మండల పరిధిలోని ఖాజీపురం గ్రామానికి చెందిన పటాన్ హైదర్ ఖాన్ అనే వ్యక్తి నూతనంగా నిర్మిస్తున్న భవనంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందిగామ మండలం సోమవారం గ్రామానికి చెందిన జాంగాల సాంబశివరావు(36) నిర్మాణ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ కు. గురయ్యాడు. హుటాహుటిన ఇతరని మధిర ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతను మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కాగాసదరు భవన నిర్మాణ యజమాని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి. ఇతను ప్రస్తుతం హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. భవన నిర్మాణాన్ని కాంట్రాక్టుకు ఇచ్చినట్లు తెలిసింది. సమాచారం తెలుసుకున్న మధిర పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ నిర్వహించారు. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీ లో ఉంచారు. మధిర పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## న్యాయవాదులకు బ్రహ్మకుమారిస్ రాఖీలు

**కొత్తగూడెం లీగల్, ఆగష్టు 25 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో మంగళవారం బ్రహ్మకుమారిస్ భాద్యులు విచ్చేసి న్యాయవాద సోదర సోదరీమణులకు రాఖీలు కట్టి, ప్రసాదం లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ ముదుల్కర్, జనరల్ సెక్రెటరీ గడ్డిపల్లి మహేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు గడదాసు నాగరాజు భానోత్ దేవదాసు న్యాయవాదులు రేపాక వేంకటరత్నం, ఏపూరి బాబురావు, జీ.వీ.కే. మనోహరరావు, వెల్లంకి వెంకటేశ్వరరావు, గాజుల రామమూర్తి, వి.కోటంరాజు బి చిరంజీవి రావు మునిగడప వెంకటేశ్వర్లు, మెండు రాజమల్లు, వేల్పుల సుధాకర్, శేషావతారం అత్తులూరి మనోరమ జి. కే.అన్నపూర్ణ, ఏ.పద్మకళ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేపట్టిన కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్

**..కొత్తగూడెం, ఆగష్టు 25 ప్రభాతవార్త:**

జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో షెడ్యూల్ తెగలకు సంబంధించిన ఫిర్యాదులు, కేసులపై సమగ్ర విచారణ చేపట్టారు. కమిషన్‌కు అందిన వివిధ ఫిర్యాదులపై సంబంధిత అధికారులు, ఫిర్యాదుదారుల నుంచి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం 40 కేసులను విచారణకు స్వీకరించి, ఆయా కేసులకు సంబంధించిన రికార్డులు, నివేదికలను పరిశీలించారు. కేసుల వారీగా సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న కమిషన్ సభ్యుడు, ఫిర్యాదుల పరిష్కారానికి ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. షెడ్యూల్ తెగలకు సంబంధించిన సమస్యలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. విచారణ సందర్భంగా అధికారులు ఆయా కేసులకు సంబంధించిన రికార్డులు, నివేదికలను కమిషన్ సభ్యుడికి సమర్పించి వివరాలను వెల్లడించారు. గిరిజనుల హక్కులు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఫిర్యాదుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విచారణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఐల బదిలీలు.. కొత్తగూడెం ఎస్బీఐకి స్థానచలనం

**కొత్తగూడెం క్రైమ్, ఆగష్టు 25 ప్రభాతవార్త:**

పోలీస్ శాఖ మల్టీ జోన్1 (హైదరాబాద్) ఐజీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సీఐల బదిలీలు మంగళవారం చేపట్టారు. ఈ బదిలీల్లో భాగంగా కొత్తగూడెం ఎస్బీ సిఐగా విధులు నిర్వహిస్తున్న చెన్నూరి శ్రీనివాస్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీ చేశారు. అక్కడ ఎస్‌హెచ్‌ఓగా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. బదిలీల్లో భాగంగా పలువురు సీఐలకు వివిధ జిల్లాల్లో కొత్తగా పోస్టింగ్‌లు కేటాయించారు.

## ఫోక్సో కేసులో సంచలన తీర్పు
## ...ముగ్గురు కామాంధులకు జీవిత ఖైది....
## నేరం రుజువు కావడంతో భారీ జరిమానా విధిస్తూ ఖమ్మం ఫోక్స్ కోర్టు నిర్ణయం ..

**.చింతకాని ప్రభాత వార్త ఆగష్టు 25**

బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఘోరమైన ఫోక్స్ కేసులో ముగ్గురు నిందితులకు ఖమ్మం మొదటి పాస్ట్ ట్రాక్ (ఫోక్స్) కోర్టు జీవిత ఖైదు విధిస్తూ మంగళవారం చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది.. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ పుల్లభట్ల పొగడ కృష్ణ అర్జున్ తీర్పు వెల్లడించినట్లు వైరా ఏసిపి సారంగపాణి తెలిపారు.. కేసు వివరాల్లోకి వెళితే మండలంలోని 2022 నవంబర్ 18న ఇంట్లో ఒంటరిగా ఉన్న ఓ చిన్నారిని ఎదురింట్లో నివాసం ఉంటున్న పాలకుర్తి శ్రీ వర్ధన్ అనే యువకుడు మాయమాటలు చెప్పి తన ఇంటికి తీసుకెళ్లాడు అనంతరం తన స్నేహితులైన సిమ్మసార్తి నాగరాజు పాలకుర్తి వీరన్న లతో కలిసి బాలికపై బెదిరింపులకు దిగి లైంగికంగా దాడికి ఒడిగట్టారు ఈ విషయాన్ని బయటకు చెబితే ప్రాణాలు తీస్తామని బాధితురాలను భయభ్రాంతులకు గురి చేశారు దీనిపై బాధితురాలు తల్లి ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడంతో చింతకాని పోలీసులు క్రైమ్ నెంబర్ 152/ 2023 తో ఐపీసీ సెక్షన్లు 376, 324, 506 ,ౖ /౹ 34 తో పాటు ఫోక్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు నిందితులకు ఖైదు ,భారీ జరిమానా అప్పటి వైరా ఏసిపి ఎంఎ రహమాన్ పక్క ఆధారాలతో కోర్టులో చార్జ్ షీట్ దాఖల్ చేయగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె.శరత్ కుమార్ రెడ్డి ప్రాసిక్యూషన్ తరపున బలమైన వాదనలు వినిపించారు సాక్షాధారాలు వైద్య నివేదికలను పరిశీలించిన న్యాయస్థానం నేరం రుజువు కావడంతో ౘ1 పాలకుర్తి శ్రీ వర్ధన్ (19) ఏ 2 సిమ్మసార్తి నాగరాజు( 20) ౘ3 పాలకుర్తి వీరన్న అలియాస్ అభి (20 )లకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పింది దీనితోపాటు ఏ 1 కు 65000 ఎ2 ఏ3 లకు చేరో అరవై వేల రూపాయలు భారీ జరిమానా విధించింది..సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు ...ఈ కేసులో పక్కాగా దర్యాప్తు చేపట్టి నిందితులకు శిక్ష పడేలా శ్రమించిన ఏసిపి రహమాన్ చింతకాని ఎస్ఐ జి నరేష్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ కే శ్రీనివాసరావు లైజన్ ఎస్ఐ శ్రీకాంత్ హెచ్సీలు నాగేశ్వరరావు శ్రీనివాస్ నాగేశ్వరరావు హోంగార్డులు చిట్టిబాబులను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రత్యేకంగా అభినందించారు బాధితులకు న్యాయం జరిగేలా శ్రమించిన పోలీసు బృందానికి ప్రశంసలు వెలువెత్తుతున్నాయి

# పీఏసీఎస్ చైర్మన్ పదవి లంక అబ్బులుకి ఇవ్వాలి

## టిపిసిసి అధ్యక్షుడు, మంత్రి, ఎంపీని కలిసిన దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు





**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (ఆగస్టు 24)** కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేసిన దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లంక శ్రీనివాసరావు (అబ్బులు) కు దుమ్ముగూడెం పిఏసిఎస్ చైర్మన్ పదవిని అప్పగించాలని కోరుతూ పలువురు దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలిసి వినతి పత్రం సమర్పించారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమాభివృద్ధి మత్స్య క్రీడలు యువజన సర్వీసుల శాఖల మంత్రి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకేటి శ్రీహరి మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ లను దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా దుమ్ముగూడెం పీఏసీఎస్ చైర్మన్ పదవిని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లంక అబ్బులుకు ఇవ్వాలని లంక అబ్బులు గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్నారని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వివిధ బాధ్యతలు నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని నాయకులు తెలిపారు కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలోనూ కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న లంక అబ్బుల సేవలను గుర్తించి దుమ్ముగూడెం పీఏసీఎస్ చైర్మన్ పదవి ఆయనకు కేటాయించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోరారు పార్టీ పట్ల ఆయనకున్న దీర్ఘకాలిక అనుబంధం కార్యకర్తలతో ఉన్న సత్సంబంధాలు సంస్థాగత అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ విషయంపై సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని వారు పార్టీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ మీడియా కమ్యూ నికేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ కనుబుద్ది దేవా కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటమళ్ళ సంగీతరావు,ల డింగి సందీప్ రెడ్డి లంక రాంప్రసాద్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ వాసం రాంకుమార్ లంక సంపత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వనమహోత్సవం



**దుమ్ముగూడెం : ప్రభాతవార్త (ఆగస్టు 24)** దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వనమహోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు దుమ్ముగూడెం అటవీ రేంజి సిబ్బంది దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సిబ్బంది విద్యార్థులు కళాశాల వద్ద మొక్కలు నాటారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి ఎఫ్ఆర్ఓ కమల మాట్లాడుతూ విద్యార్థులు తల ఒక మొక్కను విధిగా నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి కృషి చేయాలని తెలిపారు మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన గాలి నీరు దొరుకుతాయని వర్షాలు పుష్కలంగా కురుస్తాయని చాలా ఉపయోగాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ తమ ఇళ్లల్లో మొక్కలు నాటాలని వాటిని మంచిగా పెరిగేలాగా శ్రద్ధ వహించాలని అదేవిధంగా అడవుల వలన కలిగే లాభాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు డిఆర్ఓ సుజాత ఎఫ్ ఎస్ ఓ ఆదినారాయణ ఖలీద్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ ఆల్ రెయిన్ స్టాఫ్ బేస్ వాచర్స్ పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డీఐఈఓ ఆకస్మిక తనిఖీ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డీఐఈఓ) హెచ్. వెంకటేశ్వర్లు మంగళవారం బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం కళాశాల విద్యా ప్రమాణాలు, కళాశాల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు.తనిఖీలో భాగంగా కళాశాలలోని అకడమిక్ రికార్డులు, రిజిస్టర్లు, విద్యార్థుల అభ్యసన ప్రగతిని డీఐఈఓ పరిశీలించి అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు, షూస్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు.కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో డీఐఈఓ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ వీన్యా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వీన్యా మాట్లాడుతూ విద్యార్థి దశ భవిష్యత్తును తీర్చిదిద్దుకునే కీలకమైన సమయమని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక



లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించేందుకు నిరంతరం శ్రమించాలని సూచించారు. కష్టపడి చదివితే మంచి ఫలితాలు తప్పకుండా సాధించవచ్చని తెలిపారు. సీనియర్ అధ్యాపకులు సి.హెచ్. నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రమశిక్షణే విజయానికి పునాది అని అన్నారు. విద్యతో పాటు సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్దలను గౌరవించడం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఎన్.ఎస్. కుమార్, ఎన్ఎస్ఎస్ పీవో జి. శ్రీనివాస్, పి.వి.ఎస్.ఎన్. మూర్తి, కొండ ముకుందం, లైబ్రేరియన్ పద్మావతి, అధ్యాపకులు వెంకటకృష్ణ, వెంకటేశ్వర్లు, ప్రదీప్, సరస్వతి, నరేష్, సాహితి, దివ్య, నాన్‌టీచింగ్ సిబ్బంది ఉమ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి

## కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

## షాపుల యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** దొంగతనాలు, నేరాల నివారణకు ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని బూర్గంపహాడ్ ఎస్సై మేడా ప్రసాద్ సూచించారు. మంగళవారం సాయంత్రం మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ బస్టాండ్ కూడలి వద్ద గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తే వారి కదలికలపై నిఘా ఉంచి, అనుమానం కలిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు. ముఖ్యంగా బైక్ దొంగతనాలు, ఇళ్లలో చోరీలు తదితర నేరాలను అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వ్యాపారులు, షాపుల యజమానులు తమ దుకాణాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించడంతో పాటు, రోడ్డు ప్రమాదాల సమయంలో కూడా కీలక ఆధారాలు లభించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా డ్రైవింగ్ చేయడం, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, సరైన పత్రాలు లేని వాహనాలను వినియోగించడం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. వాహనదారులు తమ కుటుంబ భద్రతను దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై తెలిపారు. మత్తు పదార్థాలు, గంజాయి వంటి నిషేధిత పదార్థాలను వినియోగించినా, విక్రయించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. నేరాల నియంత్రణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

# నేటి తరానికి ఆదర్శ నేత సారంపల్లి మల్లారెడ్డి

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య

**దుమ్ముగూడెం : ప్రభాతవార్త (ఆగస్టు 24)** దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామంలో అఖిలభారత కిసాన్ సభ జాతీయ నాయకుడు సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ మల్లారెడ్డి ఆశయాలు సేవలు ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. సారంపల్లి మల్లారెడ్డి మృతి కుటుంబానికి కాదు పార్టీకి తీరనిలోటని అన్నారు ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు రైతాంగ పోరాటాలకు తీరని లోటని ఆయన సిపిఎం పార్టీలో అనేక ఉద్యమాల పోరాటాల్లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి 1964 సిపిఎం పార్టీ ఏర్పాటైన తర్వాత మల్లారెడ్డి జీవితాంతం పేదలు రైతులు కార్మికులు కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడారని తెలిపారు ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి నిరంతరం రైతుల సమస్యలు పరిష్కారం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన గొప్ప నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి అని కొనియాడారు మల్లారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని కారం పుల్లయ్య పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యుడు బొల్లి సత్యనారాయ ణసాయిబాబు రాజు శ్రీను వెంకన్న పుల్లన్న కృష్ణ ఖాదర్ బాబు దివాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మండల స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న దివ్యాంగ బాల బాలికలకు మండల స్థాయి ఆటల పోటీలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గౌతాపురం ఎంపీపీఎస్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి యధుసింహా రాజు మాట్లాడుతూ.. దివ్యాంగ చిన్నారుల్లోనూ అనేక విభిన్నమైన ప్రతిభా సామర్థ్యాలు దాగి ఉన్నాయని అన్నారు. క్రీడల ద్వారా వారిలోని ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ ఆటల పోటీలను నిర్వహిస్తోందన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి బహుమతులు సాధించడం అభినంద నీయమని పేర్కొన్నారు.అనంతరం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు, మెమొంటోలను అధికారులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్, జీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రవిలా, ఉషారాణి, స్థానిక సర్పంచ్ మందా నాగరాజు, ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు వీరేష్, కళ్యాణి, బిందు, మాధవి, స్వప్నతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.